నేటి దినపత్రిక
# సూర్య
శుక్రవారం
26 జనవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా





## 75 ఏళ్ల చరిత్రలో పేట ఎంపీ బరిలో
# వైసీపీ బీసీ



**వైసీపీ వ్యూహంతో సందిగ్ధంలో టిడిపి**

- టిడిపి వ్యూహానికి వైసిపి ప్రతివ్యూహం
- టిడిపి కూడా బిసీ కార్డు ప్రయోగిస్తే మంచిదంటోన్న విశ్లేషకులు
- కొత్త నేతగుంటూరుకు పంపించే యోచనలో టిడిపి
- ఆవిర్భావం నుంచి నేటి వరకు 'బిసి'లకు లేని ప్రాతినిధ్యం
- ముఖ్యమంత్రి వ్యూహాత్మక స్టెప్ తీసుకున్నారన్న వ్యాఖ్యలు
- హర్షం వ్యక్తం చేస్తున్న బీసీ సంఘాలు
- వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాం
- పార్లమెంట్ చరిత్రలోనే బీసీలకు ప్రాధాన్యత కల్పిస్తున్న వైసిపి
- మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పేరు పరిశీలన

వివరాలు 3వ పేజీలో

# వైసీపీపై జంగాస్త్రం
## సామాజిక న్యాయంపై అనుమానపు చాయలు..!!



- రాష్ట్ర బిసి అధ్యక్షులు 'జంగా' అలక
- గురజాల సీటుపై మంకు పట్టు
- అడిగే అర్హత ఉందంటూ వ్యాఖ్యలు
- విజ్ఞప్తిని పట్టించుకోవడంలేదని ఆవేదన
- ఎంపి కృష్ణదేవరాయలు దారిలోనే 'జంగా'
- 28న చంద్రబాబు సమక్షంలో టిడిపిలోకి ఎంపి 'లావు'..?

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో,పల్నాడు జిల్లా**

వైసిపికి ఏమైంది.. నేతలు ఒక్కొక్కరు జారుకుంటున్నారు. సర్వేల పేరిట వస్తున్న ఫీడ్‌బ్యాక్ కారణంగా అనేక మంది సిటింగులకుసీటు గ్లంతు అవుతోంది.వారి స్థానంలో కొత్తవ్యక్తులు వస్తున్నారు. పార్టీ సమస్య జఠిలంగా మారుతోన్న నేపథ్యంలో పార్టీలలో సీనియర్లు ఉన్న అనేక మంది సీటును ఆశిస్తున్నారు. అయితే వారికి సీటును ఇవ్వడానికి అవకాశం లేదని స్పష్టం చేస్తున్నా నేపథ్యంలో సీనియర్లు కూడా తిరుగబాబు బావులా ఎగరవేస్తున్నారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి గురజాల సీటును ఆశిస్తున్నా క్రమంలో అనేక మార్లు పార్టీ పెద్దలకు ఆయ ఆశాభావాన్ని వ్యక్తం చేసినట్లు తెలిపారు.ఈ విషయంపై అధిష్టానం పెద్దలకు చెప్పిన జంగా నియోజవకర్గంలో తన ప్రయత్నాలను కొనసాగించారు. ఆరు మాసాల ముందునుంచే వ్యూహాత్మకంగా నియోజవర్గంలో పర్యటనలు చేసిన జంగా తన

మిగతా 3వ పేజీలో



## యరపతినేని ఆధ్వర్యంలో
# మెగా జాబ్ మేళా

**పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ గురజాల వాగ్దేవి కాలేజీలో మెగా జాబ్ మేళా జరుగుతుందని,యాభై ప్రముఖ కంపెనీలు మెగా జాబ్ మేళాలో పాల్గొంటున్నాయని,ఇప్పటికే రెండు వేల మంది యువత లింకు ద్వారా రిజిస్టర్ చేసుకున్నారన్నారు.స్థానికుడైన నేను స్థానిక యువత కోసం జాబ్ మేళాలు నిర్వహిస్తున్నానన్నారు. త్వరలోనే పిడుగురాళ్లలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ

మిగతా 3వ పేజీలో

## దేశంలోని పౌరులందరు సమానమే



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

భారత రాజ్యాంగ ప్రవేశిక స్ఫూర్తి ద్వారా అన్నింటిలో సమాన న్యాయం అందించాలని, కుల, మత, జాతి, లింగ వివక్ష లేకుండా దేశంలోని పౌరులందరు సమానమని భారత రాజ్యాంగం తెలియ జేస్తుందని సత్తెనపల్లి మండలం, కట్టమూరు జెడ్ పి ఎచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రత్తయ్య తెలియజేసారు. గురువారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే సందర్భంగా భారత రాజ్యాంగ ప్రవేశిక ముఖ్యాంశాలపై ఫోటో ప్రదర్శన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డి బి ఆర్ సి రిజినల్ కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ బి. రమణమూర్తి పాల్గొని మాట్లాడుతూ... రాజ్యాంగంలో బాల బాలికలకు అరుదైన హక్కులు, అవకాశాలు కలిగి ఉన్నాయని, అంబేద్కర్ నీ స్ఫూర్తిగా తీసుకోని ఉన్న స్థితి నుండి ఉన్నతమైన స్థాయికి ఎదగాలని సూచించారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించారని, రాజ్యాంగంలో 18సంవత్సరాలలోపు బాల బాలికలకు 42 రకాల హక్కులు కల్పించారని, వాటిలో ప్రధానంగా జీవించేహక్కు, రక్షణపొందేహక్కు, అభివృద్ధి చెందేహక్కు భాగస్వామ్యపు హక్కు పొందుపరిచటం జరిగిందన్నారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 17, 21-ఏ ఒక్కరిపైన కుల, మత, వర్గం, వైకల్యం పేరుతో వివక్ష చూపారాదని, ప్రజలు తమకు ఇష్టమైన మతాన్ని, దేవతలను, ఆచారాలను, సంప్రదాయాలు పొందుటకు రాజ్యాంగం హక్కులు, అవకాశాలు కల్పించిందని రమణమూర్తి చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శరవేగంగా అమరావతి - బెల్లంకొండ రోడ్డు పనులు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

ప్రజలకు ఇచ్చిన హామీని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు నిలబెట్టుకుంటున్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన అమరావతి - బెల్లంకొండ డబుల్ లేన్ రోడ్డు పనులు శరవేగంగా జరిపిస్తున్నారు. తరచూ పనులను పర్యవేక్షిస్తూ వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. ఫలితంగా క్రోసూరు వద్ద పనులు తుది దశకు చేరుకున్నాయి. రోడ్డు వెడల్పు పనులు పూర్తి చేసి చివరి దశలో తారు వేస్తున్నారు. ఈ పనులను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పరిశీలించారు. అమరావతి నుంచి బెల్లంకొండ వరకు త్వరగా పనులు పూర్తయ్యేలా చూడాలని సూచించారు.

## ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

- రాయపూడి సాంబశివరావు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని క్రమశిక్షణ పట్టుదలతో చదివితే ఉన్నత స్థితికి చేరుకోవచ్చునని పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెవి రమణ అన్నారు. పాటిబండ్ల ఆర్.సి.యం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు రాయపూడి సెల్ఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెంకటేశ్వరరావు, రంగా రాయుడు, రఘు నాయుడు సౌజన్యంతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ నమూనా ప్రశ్నాపత్రాల పుస్తకాలను గురువారం అందజేశారు. రాయపూడి ఫౌండేషన్ సభ్యులు రాయపూడి సాంబశివరావు, ఆర్.సి.యం పాఠశాల హెచ్ఎం విజయ కుమారి ఉపాధ్యాయులు కాసు నాగభూషణ్ రెడ్డి సహచర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విధులకు హాజరు కాకుండా... హాజరు వేసుకుంటున్న సీనియర్ అసిస్టెంట్

రాజుపాలెం, మేజర్‌న్యూస్

విధులకు హాజరు కాకుండా... రిజిస్టర్లో హాజరు వేసుకుంటున్న సీనియర్ అసిస్టెంట్ ఉదంత మీది. ఈ వ్యవహారం తనకేమీ తెలియదంటున్న రాజుపాలెం ఎస్ టి ఓ... ఈ విచిత్ర పరిస్థితి ఎక్కడో కాదు సుమ... సాక్షాత్ రాజుపాలెం సబ్ ట్రెజరీ కార్యాలయంలో వెలుగుచూసి%శీ%ది. ఇక వివరాల్లోకి వెళితే.... రాజుపాలెం ఎస్ టి ఓ ఆఫీస్ లో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ కరుణ కుమారి ఈనెల 19,20,23 శుక్రవారం, శనివారం, మంగళవారం ఎటువంటి సమాచారం గానీ, సెలవు చీటీ గాని ఇవ్వకుండా ఆఫీస్ కి దుమ్మా కొట్టారు. సోమవారం ఆఫీస్ టైం కి వచ్చి శుక్రవారం, శనివారం ఆఫీస్ కి వచ్చినట్టు రిజిస్టర్ లో సంతకం పెట్టేశారు. అదేవిధంగా బుధవారం ఆఫీస్ కొచ్చి మంగళవారం కూడా వచ్చినట్టు సంతకం




చేసుకున్నారు. గతంలో కూడా ఇలా ఆఫీస్ కి రాకుండానే వచ్చినట్టు రిజిస్టర్లో సంతకాలు పెట్టుకుని ప్రభుత్వాన్ని మోసం చేస్తుందని తెలిసింది. ఇదిలా ఉండగా... కరుణ కుమారి దగ్గరికి వచ్చిన బిల్లులను పాస్ చేయాలంటే... డబ్బులు ఇస్తేనే బిల్లులు పాస్ అవుతాయని, లేదంటే ఆడిట్ కి పంపిస్తానని, బిల్లులు కోసం వచ్చిన వాళ్ళ దగ్గర నగదును వసూలు చేస్తున్నట్టు సమాచారం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధి కారులు స్పందించి, బిల్స్ కోసం వచ్చిన వారిని డబ్బులు కోసం పీడించడమే కాకుండా, ఆఫీసుకు రాకుండా డ్యూటీకి వచ్చిన రోజు అన్ని రోజులు వచ్చినట్లు హాజరు వేసుకొని ప్రభుత్వాన్ని మోసం చేస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న సీనియర్ అసిస్టెంట్ పై తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజానీకం కోరుతోంది.

**ఎస్ టి ఓ వెంకటేషన్ వివరణ ఇది...!!**

ఈ విషయంపై రాజుపాలెం ఎస్ టి ఓ నరసింహాన్ వెంకటేషన్ ని వివరణ కోరగా... నాకు ఎటువంటి సమాచారం గానీ, సెలవు చీటీ గాని కరుణ కుమారి ఇవ్వలేదని, వచ్చిన రోజు రిజిస్టర్లో సంతకాలు పెట్టుకుంటుందని వివరణ ఇచ్చారు.

## 50 సీసీ కెమెరాల పర్యవేక్షణలో గవర్నమెంట్ హాస్పిటల్...!!

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం హాస్పిటల్ సెక్యూరిటీ కెమెరాలు పెంచడం వల్ల దాన్ని వీక్షించడానికి ఎల్ఈడి టీవిని ఉదాహరంగా చేశారు. హాస్పటల్ సూపర్డెంట్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. ప్రస్తుతం హాస్పిటల్లో సుమారు 50 సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయని చెప్పారు. ఒకప్పుడు కేవలం 16 కెమెరాలు ఉండే వని, ఇప్పుడు మొత్తం 50 కెమెరాలు పర్యవేక్షణలో హాస్పటల్ ఉందని, దీని వీక్షించడానికి పెద్ద టివి అవసరం




కాగా, డైరెక్టర్ కొత్త రామకృష్ణ వెంటనే స్పందించి టీవీ డొనేట్ చేశారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు

### టీవీ డొనేట్ చేసిన రామకృష్ణ

తెలియజేశారు. కొత్త రామకృష్ణ మాట్లాడుతూ... హాస్పిటల్లో ఒకప్పుడు పర్యవేక్షణ లో పం ఉండేదని ఇప్పుడు ప్రతి వార్డుకి కెమెరా అమర్చడం వల్ల ఎక్కడ ఏ చిన్న సమస్య తలెత్తిన సీసీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతుంది అని దొంగతనాలు, సిబ్బంది మీద పరిరక్షణ లోపం లేకుండా సజావు గా ఉంటుందని ఆ ఉద్దేశంతో ఈరోజు టీవీ డొనేట్ చేస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో నర్సింగ్ సూపర్డెంట్ రాధ, ఏవో గంగాభవాని పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీలోకి చేరిన కోనూరు టీడీపీ కార్యకర్తలు

పెదకూరపాడు, మేజర్‌న్యూస్: అచ్చంపేట మండలం కోనూరు లో టీడీపీకి చెందిన 15 కుటుంబాల వారు క్రోసూరు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ గత నాలుగేళ్లలో సీఎం వైఎస్ జగన్ నేతృత్వంలోని ప్రభుత్వం పేదలకు అన్ని సంక్షేమ పథకాలు సక్రమంగా అందిస్తున్నదన్నారు. కులం, మతం, పార్టీలు చూడకుండా అందిస్తున్న సంక్షేమం, చేస్తున్న అభి



వృద్ధి నచ్చి ఎంతోమంది టీడీపీ నుంచి తమ పార్టీలో చేరుతున్నారన్నారు. గతంలో తాను ఏ ఇంటికి వెళ్లినా సమస్యలు చెప్పేవారన్నారు. కానీ గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రతి సమస్యను తెలుసుకొని పరిష్కరించామన్నారు. అందుకే ఇప్పుడు ఏ గడపకు వెళ్లినా ఆదరణ, ఆప్యాయత లభిస్తోందన్నారు. ప్రతిపక్షాలు కలలో కూడా ఊహించలేని అభివృద్ధిని ఈ నాలుగేళ్లలో చేశామన్నారు. మరోసారి తనను ఆదరిస్తే.. పెదకూరపాడు నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానన్నారు. వచ్చే ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గంలో మరోసారి వైఎస్సార్సీపీ జెండా ఎగరేందుకు అందరూ కలిసి కృషి చేయాలని కోరారు. వైఎస్సార్సీపీలో చేరిన వారిలో నందిగం రవి, నందిగం కోటేశ్వరరావు, నందిగం భూషణం, దర్శి ఇసాక్, దర్శి స్వామి, దర్శి మనిషా, నందిగం విష్ణు,దర్శి సువార్త, నందిగం గంగారావు, నందిగం కోటి రత్నం, నందిగం దేశమ్మ, నందిగం దయమ్మ, కొమ్మువరపు రోషమ్మ, కొమ్మువరపు నాగయ్య, నందిగం ప్రవీణ్, బయ్యవరం నాగయ్య తదితరులున్నారు.





## వికసిత భారత్

వినుకొండ, మేజర్‌న్యూస్

జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వికసిత భారత్ కార్యక్రమంలో భాగంగా స్థానిక గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమావేశం మందిరం నందు నూతన ఓటర్ల సమ్మేళనం , భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్టా వంశీ కృష్ణ , పల్నాడు జిల్లా బిజెవైయం అధ్యక్షుడు రాజనాల వెంకట రాజీవ్ రెడ్డి ఆదేశాల మేరకు నూతన ఓటర్ల సమ్మేళనం ఘనంగా జరిగింది.సమావేశం మందిరంలోని డిజిటల్ స్క్రీన్ పై ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ప్రత్యక్షంగా కళాశాల విద్యార్థినీ విద్యార్థులు వీక్షించారు. ప్రధాని ప్రసంగంలో యువత అభివృద్ధికి చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను తెలుసుకున్నారు. మేక్ ఇన్ ఇండియా, స్టాండప్ ఇండియా, డిటిటల్ మనీ పేమెంట్స్, వందే భారత్, ఆత్మనిర్భర భారత్ తదితర అంశాలపై స్వయంగా ప్రధాని మోదీ చెప్పడాన్ని స్వాగతించారు. హర్షం వెలిబుచ్చారు. కార్యక్రమంలో భారతీయ జనతా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కవల కుంట జాన్ బాబు, ఉపాధ్యక్షుడు జడ్డా లక్ష్మీ నారాయణ, పట్టణ బిజెవైయం అధ్యక్షుడు ధేనువ కొండ శ్రీహరి రాజు, పట్టణ బీజేపీ అధ్యక్షుడు నల్లూరి వీర రాఘవులు, కార్యదర్శి సుధా గణేష్, సుధాకర్, సీనియర్ నాయకులు అచ్యుత మూర్తయ్య తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో డిబేట్ పోటీల్లో 75త్యాళ్ళూరు విద్యార్థినికి ప్రథమ స్థానం

పెదకూరపాడు, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా నర్సరావుపేట మున్సిపల్ హైస్కూల్లో జిల్లా స్థాయిలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జరిగిన డిబేట్ పోటీల్లో పెదకూరపాడు మండలం 75త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్ విద్యార్థిని టి.అమృత రాణి ప్రథమ స్థానం సాధించి స్థానిక ఉప విద్యాశాఖాధికారి వేణుగోపాల రావు చేతులు మీదుగా బహుమతిని అందుకుంది.ఈ కార్యక్రమం లో డిఎస్.ఓ మధు కుమార్,ఇతర అధికారులు పాల్గొన్నారు.జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన అమృత రాణి ని,శిక్షకును ఇచ్చిన ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి,పిసి చైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు అభినందించారు.



# వైసీపీపై జంగాస్త్రం

(మొదటి పేజీ తరువాయి)

అనుయాయులకు తాను పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని మాచవరంలో ఏర్పాటు చేసిన బహిరంగసభ కొంత ఘాటుగా వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలో రాజకీయ ప్రాధాన్యత ఇవ్వడంలేదని పరోక్షంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ విషయంలో కొందరు బిసీ నేతలు కూడా జంగాకు సపోర్టు ఇచ్చారు. నియోజకవర్గంలో ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నాని, పార్టీ కోసం వాటిని దిగమింగు కున్నానని అనేక ప్రైవేటు సంభాషణలలో వ్యాఖ్యానించారు. అయిలే జంగా చేసింది తన గురించేనన్న విషయాన్ని అర్థం చేసుకున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి నియోజకవర్గంలో అనేక పదవులు బీసీలకు ఇచ్చిఇన విషయాన్ని పత్రికా పరంగా వెల్లడించారు. ఈ ఎపిసోడ్ ఇలా కొనసాగుతోన్న నేపధ్యంలో ఎన్నికలు దగ్గరపడుతోన్న కొలది జంగాలో తొంతర పెరిగింది.గుంటూరులో యాదవ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఒకానొక సమయంలో జంగా పార్టీ మారుతున్నఆరనే ప్రచారం కూడా వచ్చింది. అయితే తాను పార్టీ మారటం లేదని తాను సీటు మాత్రమే అడుగుతున్నానిశ్రీన ఒక వేళ సీటు ఇవ్వని పక్షంలో తన కార్యాచరణను ప్రకటిస్తానని ఒక వైసిపికి అల్టిమేటం ఇచ్చినట్లుగా వ్యాఖ్యానించారు.అయినా అధిష్ఠానం స్పందించలేదని, అయితే రెండు రోజులుగా పార్టీ అధిష్ఠానం పెద్దలు విజయసాయిరెడ్డి,సజ్జల రామకృష్ణారెడ్డి, పార్టీ కార్యాలయం ఇన్‌చార్జి లేళ్ళ అప్పిరెడ్డి ఫోన్ చేసినట్లు సమాచారం అయితే వారి ఫోన్లు జంగా తీయలేదన్న సమాచారం ఉంది.దీంతో జంగాకు స్నేహితునిగా భావించే మోపిదేవి వెంకటరమణ ఫోన్ చేసినప్పటికీ లిప్టు చేసిన జంగా తరువాత మీతో మాట్లాడుతానని చెప్పినట్లు తెలుస్తోంది.

**వైసిపిలో సామాజిక న్యాంపై అనుమానపు ఛాయలు:**

వైసిపికి బీసీలను దగ్గర చేయటంలో ప్రధాన భూమిక పోషించిన ఆ పార్టీ బీసీ అధ్యయన కమిటి ఛైర్మన్, బీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ,ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తికే న్యాం జరగలేదంటే వైసిపిలో సామాజిక సాధికారత న్యాయంపై నీలినీడలు కమ్ముకుంటున్నాయన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది.గత రెండు మాసాలుగా రాష్ట్రంలో జరుగుతోన్న సామాజిక సాధికారయాత్ర ఎవరికి సందేశం ఇవ్వడానికి అంటూ ప్రతిపక్షనేతలు చురకలు అంటిస్తున్నారు. పార్టీలో బీసీ పెద్దలకే అవకాశం లేదంటే అక్కడ ఎవరిని అందలం ఎక్కిస్తున్నారో అర్థం చేసుకుండి అంటూ బీసీలకు సూచిస్తున్నారు. ఇదిలావుండగా గురువారం పిడుగురాళ్ళలోని పార్టీ కార్యకర్తలతో జంగా సమావేశం అయినట్లు తెలుస్తోంది. ఇదిలావుండగా,వైసిపికి ఇప్పఇకే ఎమ్మెల్యేలు ఎలీజా, పార్థ సారథి, రక్షణనిధి, ఎంపి కృష్ణదేవరాయలు తోపాటుగా అనేక మంది ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన నేతలు పార్టీ మారే అవకాశాలు ఉన్నాయి.

**ఎంపి కృష్ణదేవరాయలు దారిలోనే జంగా పయనం:**

వైసిపి తలెత్తుతోన్న రాజకీయ కుదుపు గుంటూరు జిల్లాలో కూడా జరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎంపి లావు కృష్ణదేవరాయలు వైసిపి పార్టీకీ, ఎంప పదవికి రాజీనామా చేసిన నేపధ్యంలో ఎమ్మెల్సీ జంగా కూడా ఆయన దారిలోనే నడిచే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే ఈ నెల 28 న పొన్నూరు నియోజకవర్గంలో రా..కదిలిరా..సభ వస్తున్న చంద్రబాబు సమక్షంలో ఎంపి కృష్ణదేవరాయలు చేరబోతున్నట్లు సమాచారం. అయితే జంగా గురజాల సీటు విషయంలో అనిశ్చితా కారణంగా ఇంకా వేచి చేసే ధోరణి అవలంభిస్తున్నట్లు తెలుస్తోంది.ఏది ఏమైనా వైసిపిలో మాత్రం గత నెలరోజులుగా జంగాస్త్రం దెబ్బకు అధిష్ఠాం విలవిలాడున్నట్లుగా సమాచారం.

## యరపతినేని ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

(మొదటి పేజీ తరువాయి)

నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించు కావాలని పిలుపునిచ్చారు. సైకో పాలనలో యువతకు,డీఎస్సీ లేదు,జాబ్ కేలండర్ లేదు. ఒక్క ఉద్యోగం కూడా లేదు. యువతను గంజాయి మత్తుకు బానసలుగా మార్చారన్నారు. స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఈ నాలుగున్నర ఏళ్లలో నియోజకవర్గంలో జాబ్ మేళాలు పెట్టి ఉద్యోగాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు.అధికారపార్టీ నేతలు చేయాల్సిన జాబ్ మేళ పనిని,నేను అధికారంలో లేకపోయినా నియోజకవర్గ యువత కోసం ముందుకు వచ్చామన్నారు.ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ వారిని అడ్డం పెట్టుకొని అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వమే వారిపై దాడులు చేస్తున్నారాన్నారు.వైసీపీ ప్రభుత్వంలో రాజకీయంగా ఎదిగిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ నేతలను పట్టించుకోడం లేదన్నారు.కోడి కత్తి కేసులో సాక్షాలను రూపుమాపేందుకు కోడి కత్తి శ్రీను పై ప్రభుత్వం నుండి ప్రాణ హాని జరిగే ప్రమాదం ఉందని అన్నారు. పిడుగురాళ్ల పట్టణంలో దేవస్థానానికి సంబంధించిన భూమిని కొందరు అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని, త్వరలో దాని పూర్తి వివరాలు వెల్లడిస్తానని వ్యాఖ్యానించారు.నియోజక వర్గంలో అలజడి సృష్టించడానికి వైసీపీ ప్రభుత్వమే ప్రయత్నం చేస్తున్నదన్నారు.దీనికి ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి బాధ్యత వహించాలన్నారు.నియోజవర్గంలో అక్రమ మైనింగ్ వలన చిన్నారులు చనిపోతే ఎమ్మెల్యే గాని అధికారులు కానీ ఎవరూ పట్టించుకోలేదన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఒక్క వైసీపీ కార్యకర్తకు కూడా హాని చేయలేదన్నారు. బాబాయ్ వివేకానంద హత్య కేసులో సాక్షి పేపర్లో చంద్రబాబుపై ఆరోపణలు చేశారని, సిబిఐ అధికారులు నిజాలు నెగ్గుతేల్చాలన్నారు. నవరత్నాలలో రోజుకు ఒక రత్నం రాలిపోతుందని వ్యాఖ్యానించారు.జగన్ కు రాజకీయ స్మశానం తప్పదని జోస్యం చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా నియోజకవర్గంలో, రాష్ట్రంలో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థుల గెలుపు ఖాయమని జోస్యం చెప్పారు.

## 75 ఏళ్ళ చరిత్రలో..

# పేట ఎంపీ బరిలో వైసీపీ బీసీ

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా** రాజకీయాలు మారుతున్నాయి. పార్టీలలో పల్లకి మోసే బోయిలుగా ఉన్న అనేక మందికి బీసీ నేతలకు రాజకీయ ప్రాధాన్యత లభిస్తోంది. చరిత్రనే మలుపు తిప్పే విధంగా మారుతోన్న రాజకీయ ప్రక్రియలో 'బీసీ'లకు వైసిపి లో ప్రాధాన్యత లభిస్తోంది. పౌరుషం, ఆధ్యాత్మిక, రాజకీయ సౌరభాలతో విలసిల్లే నర్సరావుపేట పార్లమెంట్ నియోజకవర్గంలో బీసీలకు తొలిసారి ప్రాధాన్యత లభిస్తోంది. 75 ఏళ్ళ స్వతంత్ర భారతావనిలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పార్టీలు చర్యలు తీసుకుంటున్నాయి. ఇందులో భాగంగా నర్సరావుపేటకు తొలిసారిగా బీసీ ఎంపి అభ్యర్థిని బరిలో నిలుపుతోన్న వైసిపి సత్ఫలితాలను పొందుతుందన్న భావన బీసీ వర్గాలలో వ్యక్తమవుతోంది. ఈనేపధ్యంలో వైసిపి బీసీలకు ఇచ్చిన రాజకీయ ప్రాధాన్యతను దృష్టి ఉంచుకుని అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామన్న భావనసర్వత్రా వ్యక్తమవుతోంది. ఇదిలావుండగా, నర్సరావుపేట పార్లమెంట్ చరిత్రనే మలుపు తిప్పే విధంగా మారుతోన్న రాజకీయ సమీకరణలు ఏపార్టీ నుంచి పోటీ చేసినా వారిని గెలిపించాలని బీసీ సంఘాలు భావిస్తున్నాయి. కాగా, నర్సరావుపేట నియోజక వర్గంలో బీసీలకు తొలిసారి ప్రాధాన్యత లభిస్తోంది. 75 ఏళ్ళ స్వతంత్ర భారతావని వస్తున్న మార్పులకు అనుగుణంగా పార్టీలు చర్యలు తీసుకుంటున్నాయి. నియోజకవర్గం పుట్టిన ర్గరనుంచి నేటి వరకు బీసీలకు ప్రాధాన్యత లభించలేదు. తొలిసారిగా బీసీ అభ్యర్థి ని బరిలో నిలుపుతోన్న వైసిపి సత్ఫలాతాలను పొందుతుందన్న భావన బీసీ వర్గాలలో వ్యక్తమవుతోంది. పౌరుషం, ఆధ్యాత్మిక, రాజకీయ సౌరభాలతో విలసిల్లే నర్సరావుపేట జిల్లా కేంద్రానికి బీసీలకు ప్రాతినిధ్యం ఇస్తున్న తరుణంలో బీసీలందరు కలిసి ఐక్యంగా గెలిపించుకోవాలని నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వైసిపి తీసుకుంటున్న నిర్ణయం వ్యూహాత్మకంగా తీసుకుంటున్నట్లుగా భావిస్తున్నారు.

**17.12 లక్షల మంది ఓటర్లు :**

నర్సరావుపేట పార్లమెంట్ పరిధిలో సుమారు 17.12 లక్షమంది ఓటర్లు ఉన్నట్లు రెండు రోజుల క్రితం కలెక్టర్ లోతేటి శివశంకర్ వెల్లడించారు. పార్లమెంటు పరిధిలో మాచర్ల, గురజాల, నర్సరావుపేట, వినుకొండ, చిలకలూరిపేట, సత్తెనపల్లి, పెదకూరపాడు అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. వాటిలో గురజాల నియోజ వర్గంలో 2.71 లక్షల మంది ఓటర్లు ఉండగా, అత్యల్పంగా చిలకలూరిపేట నియోజకవర్గంలో 2.24 లక్షల ఓటర్లు మాత్రమే ఉన్నారు. ఇదిలావుండగా, జిల్లా మొత్తంలో మహిళా ఓటర్లు అధికంగా ఉండటంతో గెలుపు ఓటమిని నిర్ణయించే అధికారం కూడా మహిళలకే ఉంది. రాజకీయ వ్యవస్థలో బీసీలు ఎంపి నిలబడాలంటే గట్స్ ఉండాలి.బీసీల వెనుక బ్యాక్ బోన్‌గా ఉంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రానున్న ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత లభించాలను కోవడం విశేషంగా భావిస్తున్నారు. ఇప్పటి వరకు నర్సరావుపేట పాకలమెంంకు ప్రాతినిధ్యం వహించిన నేతలను పరిశీలిస్తే..1952లో సిఆర్ చౌదరి (ఇండిపెండెంట్), 1967,1971 మద్ది సుదర్శనం(కాంగ్రెస్), 1977,1980 కాసు బ్రహ్మనందరెడ్డి (కాంగ్రెస్, కాంగ్రెస్ ఐ),1984 కాటూరి నారాయణ స్వామి (టిడిపి), 1989,1991 కాసు వెంకట కృష్ణారెడ్డి (కాంగ్రెస్ ఐ),1996లో కోట సదయ్య(టిడిపి), 1998 కొణిజేటి రోశయ్య (కాంగ్రెస్ ఐ), నేదురుమల్లి జనార్ధనరెడ్డి(కాంగ్రెస్), 2004 మేకపాటి రాజమోహనరెడ్డి(కాంగ్రెస్), 2009 మోదుగుల వేణుగోపాలరెడ్డి( టిడిపి), 2014 రాయపాటి సాంబశివరావు(టిడిపి), 2019 లావు శ్రీకృష్ణదేవరాయలు (వైసిపి) ఇప్పటి వరకు 12 మంది నర్సఅరావుపేట పారల్మఎంట్‌కు ప్రాతినిధ్యం వహిస్తే అందరు ఓసిలకు చెందిన నేతలలే తొలిసారిగా బీసీ అభ్యర్థిని రంగంలోకి దించిన వైసిపి వ్యూహాత్మకంగా వెళుతుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. సుమారు 17.12 లక్షల మంది ఓటర్లు ఉన్న నర్సరావుపేట పార్లమెంట్ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ వర్గాలు సుమారు 65 శాతం మంది ఉన్నారంటే అతిశయోక్తి లేదు. 17.12 లక్షల మంది ఓటర్లలో కమ్మ సామాజిక వర్గం సుమారు 1.30లక్షల మంది ఉన్నట్లు అంచనాగా ఉండగా, రెడ్డి సామాజిక ఓటర్లు సుమారు లక్ష మంది ఉండవచ్చన్న అంచనాగా ఉంది. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సామాజిక ఓటర్లు అంటే సుమారు 65 శాతం వైసిపికి అనుకూలంగా ఉంటారనడంలో ఏ మాత్రం సందేహంలేదు.వీటన్నింటిని పరిగణలోకి తీసుకుని ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైఎస్ బీసీ నేతను రంగంలోకి తీసుకొస్తున్నట్లు సమాచారం ఉంది. ఇదిలావుండగా, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పేరును వైసిపి అధిష్ఠానం పరిశీలిస్తున్నట్లు సమాచారం ఉంది. అదే విధంగా తెనాలికి చెందిన ప్రముఖ డాక్టర్ పేరును కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అభ్యర్థిత్వం వైపే ముఖ్యమంత్రి మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.

**అసెంబ్లీ నియోజకవర్గాల మారనున్న సమీకరణం:**

నర్సరావుపేట ఎంపి బరిలో బీసీ అభ్యర్థికి అవకాశం కల్పింస్తున్న నేపధ్యంలో దాని పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో కూడా రాజకీయ సమీకరణాలు మారే అవకాశం ఎక్కువగా ఉంది. బీసీ అభ్యర్థుఇని రంగంలోకి దించుతున్న తరుణంలో ఆయా సామాజిక ఓటర్లు సైతం బీసీలకు ప్రాధాన్యత ఇస్తున్న పార్టీలను గెలిపించాలన్న భావనలో ఉన్నట్లు తెలుస్తోంది. గతానికి భిన్నంగా రాజకీయ సమీకఅనలు మారుతోన్న నేపధ్యంలో బీసీలకు ప్రాధాన్య కలిపించే పార్టీలకు పార్టీలకు అతీతంగా మద్దతు ఇచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

**టిడిపి వ్యూహానికి వైసిపి ప్రతివ్యూహం:**

వైసిపి ఎంపి కృష్ణ దేవరాయలును తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేసి దాదాపుగా సక్సెస్ అయిన టిడిపి అందుకు అనుగుణంగా చకచకా వ్యూహాన్ని అమలు చేసింది.ఇందులో భాగంగా గత ఏడాదిన్నర నుంచే తన వ్యూహానికి పదును పెట్టిన టిడిపి నేతలు అప్పుడప్పుడు కృష్ణదేవరాయలుకు టచ్‌లోనే ఉన్నట్లు వైసిపి నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.ఏడాదిక్రితం టిడిపి పుట్టా మహేష్‌యాదవ్‌ను నర్సరావుపేట పార్లామెంట్ బరిలో నిలపాలని భావించింది. కొన్ని రోజులు ఈ ప్రాతంలో సర్వేలు చేయించుకున్న మహేష్ యాదవ్ ఉన్నట్లు ఉండి మళ్ళీ రాలేదు. దీంతో అప్పట్లో అర్థం కాకపోయినప్పటికీ ఇప్పుడు జరుగుతోన్న పరిణాలను బట్టి కృష్ణదేవరాయలు తీసుకు వచ్చే యోచనలో ఉన్నట్లు భావించవలసి వస్తుంటున్నారు.

## అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించాలి : కమిషనర్ రమణబాబు

**మాచర్ల, మేజర్ న్యూస్:** ఓటర్ల జాబితా పట్ల ప్రతి నిత్యం అప్రమత్తతతో ఉంటూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించటంలో బిఎల్‌వ లు కీలకంగా పని చేయాలని డివిజనల్ లెవల్ అభివృద్ధి అధికారి గబ్రూనాయక్, మున్సిపల్ కమీషనర్ ఇవి రమణబాబులు సూచించారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఎల్ఓలు, మున్సిపల్ సిబ్బందితో మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ప్రతిజ్ఞ గావించారు. ఈ సందర్భంగా డివిజనల్ లెవల్ అభివృద్ధి అధికారి గబ్రూనాయక్, మున్సిపల్ కమీషనర్ ఇవి రమణబాబులు మాట్లాడుతూ ఓటర్ల జాబితా ఆధారంగానే పాలకులు ఎన్నిక అవుతారని వివరించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి బి ఎల్ వో లు మున్సిపల్ సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు.



## ఉచిత ఇంటిస్థలాల రిజిస్ట్రేషన్ల కోసం నోటిఫికేషన్ జారీ

**పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్ :** మండల న్యాయ సేవాధికార సంస్థ పిడుగురాళ్ల నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా ఉచిత ఇంటిస్థలాల రిజిస్ట్రేషన్ల కోసం గ్రామవార్డు సచివాలయాలను జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా గుర్తిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది.రిజిస్ట్రేషన్ల చట్టంలోని సెక్షన్ 7 ప్రకారం ఉచిత ఇంటిస్థలాల రిజిస్ట్రేషన్ కోసం గ్రామవార్డు సచివాలయాలు ఇక నుంచి జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా మారతాయి అని తెలిపింది. జగనన్న శాశ్వత స్థలాల హక్కు పథకం కింద సెంటు భూమి ఇళ్లపట్టాలను రిజిస్ట్రేషన్ చేసేందుకు గానూ గ్రామవార్డు సచివాలయాలను జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా ప్రభుత్వం మార్పు చేసిందని, వాటి పరిధిలోని లబ్ధిదారులు సమీపంలోని గ్రామవార్డు సచివాల యాల్లోనే పట్టాలు రిజిస్ట్రేషన్ చేయించుకునేలా నోటిఫికేషన్ ఇచ్చింది. సచివాలయాల్లోని పంచాయితీ కార్యదర్శులు, వార్డు అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శులను జాయింట్ సబ్ రిజిస్ట్రార్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం రెండు వేర్వేరు నోటిఫికేషన్లు ఇచ్చింది. స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్, ఐజీ సిఫార్సుల మేరకు ఈ నోటిఫికేషన్ ఇచ్చినట్టు పిడుగురాళ్ల కోర్టు వారి సమాచారం. ఈ నోటిఫికేషన్ తక్షణం అమల్లోకి వస్తుందని.. ఉచిత ఇంటిస్థలాల రిజిస్ట్రేషన్ల వరకూ ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని ప్రభుత్వం కోర్టు ద్వారా స్పష్టం చేసింది.

## ఘనంగా గీతాంజలి లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



వినుకొండ, మేజర్‌న్యూస్

గీతాంజలి స్కూల్స్ నందు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు స్వాగతం పలుకుతూ చిన్నారులు సందడి చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పాఠశాల ప్రిన్సిపాల్ టి. క్రిష్ణవేణి మాట్లాడుతూ డాఎబాబా సాహెబ్ అంబేద్కర్ , వారి సహచర బృందం ద్వారా భారత జాతికి రాజ్యాంగం ను అంకితం చేసిన జనవరి 26 ఎంతో పవిత్రమైన రోజు అని పూర్తి స్థాయిలో సంపూర్ణ స్వాతంత్రం సిద్ధించిన రోజు అని విద్యార్థులకు తెలియజేసారు. అలాగే ఈ 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం మనకు ఎంతో గర్వకారణమని తెలిపారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన పలు సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో గీతాంజలి స్కూల్స్ కరస్పాండంట్ వై. కిషోర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం.. అదే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే నంబూరు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

రాష్ట్రంలో అందరికీ మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. మండల కేంద్రమైన క్రోసూరుల నాడు నేడు నిధులు రూ.55 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల ఆరోగ్యం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తోందన్నారు. గ్రామ గ్రామాన హెల్త్ వెల్ నెస్ సెంటర్లు నిర్మించి కార్పొరేట్ వైద్యాన్ని గడప వద్దకే తెచ్చిందన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిని పెంచుతూ సీఎం జగన్ తీసుకున్న నిర్ణయం ఎంతో మంది పేదలకు మేలు చేసిందన్నారు. పెదకూరపాడు నియోజ కవర్గం లో రూ.25 కోట్లతో ఆస్పత్రులు అభివృద్ధి చేశామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు నాణ్యమైన వైద్యం అందించే మహాయజ్ఞం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పేదల ప్రాణాలను గాలిలో దీపాలుగా చేసిందన్నారు. కానీ సీఎం వైఎస్ జగన్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి పథకాలతో జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. మంచి చేస్తున్న వారిని గమనించి ప్రజలు వారికి అండగా నిలబడాలని కోరారు.

# పల్లెలకే ప్రభుత్వాన్ని తెచ్చిన ఘనత సీఎం జగన్ దే

## ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

ప్రభుత్వాన్ని పల్లెసీమలకు తెచ్చి గడప వద్దనే సంక్షేమం, అభివృద్ధి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దేనని పెదకూరపాడు శాసన సభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. క్రోసూరు. మండలం బయ్యవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. సచివాలయ వ్యవస్థతో లక్షలాది ఉద్యోగాలు కల్పించడంతో పాటు ప్రజలకు పాలనను చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి గారిదేనన్నారు. జగనన్న పాలనలో సంక్షేమ పథకాల కోసం ఎవరి దగ్గరకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. వాలంటీర్లు నేరుగా ఇంటికే వచ్చి అడిగి మరీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. అధికారులు, వాలంటీర్లు నేరుగా మన ఇంటికే వచ్చి మనకేం కావాలో తెలుసుకొని నెరవేరుస్తున్న ఏకైక నాయకుడు సీఎం జగన్ అన్నారు. ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు, అధికారులు మన పాలనపై అధ్యయనం చేసే స్థాయికి మన రాష్ట్రం ఎదిగిందన్నారు. కేవలం నాలుగున్నరేళ్లలోనే 40 ఏళ్లలో చూడని అభివృద్ధి జగన్ గారు చేశారన్నారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్ లతో అన్ని రకాల సేవలను ఇంటి ముందుకే తెచ్చారన్నారు. నాడు నేడు ద్వారా స్కూళ్లు బాగు చేసి నాణ్యమైన విద్య అందిస్తున్నాం న్నారు. సిరిపురంలో సంక్షేమ పథకాల ద్వారా రూ.23 కోట్లు, అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.5.48 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఇందులో కనీసం పదోవంతు అయినా నిధులు తెచ్చి అభివృద్ధి చేశారా అని ప్రశ్నించారు. పేదల కోసం పెత్తందార్లతో యుద్ధం చేస్తున్న జగనన్నకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. అనంతరం గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు.

# వైసీపీకి గుడ్ బై చెప్పి టీడీపీలో చేరిక



వినుకొండ, మేజర్‌న్యూస్

అధికార అహంకారంతో నేను చెప్పిందే వేదం అంటూ నియంతలా గాండ్రి స్తూ ప్రజలపై సవారి చేస్తున్న బొల్లా బ్రహ్మనాయుడును రానున్న ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ఎంపీటీసీ శ్రీనివాసరావు,, వైసు సర్పంచ్ రామయ్యలు అన్నారు. వేల్పూరు-1 సెగ్మెంట్ అధికార పార్టీ ఎంపీటీసీ లింగా శ్రీనివాసరావు, మాజీ వైస్ సర్పంచ్ మారాసు రామ య్యల ఆధ్వర్యంలో దివ్యకోలు శ్రీని వాసరావు, సాదినేని వెంకటేశ్వర్లు (స్వామి)సాదినేని వేణుబాబు, కోండ్రు నాగేశ్వర రావు, బోయపాటి హను మంతరావు, కాకాని వెంకటేశ్వర్లు, వేల్పుల నాగేశ్వరరావులతో పాటు గ్రామానికి చెందిన 25 కుటుంబాలు స్థానిక పార్టీ కార్యాలయంలో పల్నా డు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సమక్షం లో వైసీపీ నుండి టిడిపిలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ నియంత పాలన వ్యతిరేకిస్తూ బొల్లా అహంకారానికి గుణపాఠం చెప్పేందుకు బ్రహ్మనాయుడు సొంత గ్రామం నుండి తాము వైసిపిని వీడి టిడిపిలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈరోజు మరో 60 కుటుంబాల వరకు వైసిపి నుండి టిడిపిలో చేరేందుకు ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలు తమ వద్దకు వస్తే ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అతని అనుచరులు బెదిరించి అడ్డుకు న్నారని, కొన్ని రోజుల్లోనే వారంతా టిడిపిలో చేరటం ఖాయమన్నారు. ఈ సందర్భంగా జీవి ఆంజనే యులు గారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందని అన్నారు. బొల్లా అహంకారానికి, కక్ష సాధింపు, బెదిరింపులు, తప్పుడు కేసులు, దౌర్జన్యాలకు విసిగి పోయిన ప్రజలు వినుకొండలో అరాచక శక్తిని అంతమధించాలని ప్రజలు స్వచ్ఛం దంగా టిడిపిలో చేరుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన వేల్పూరు గ్రామం నుండి వైసీపీ ఎంపీటీసీ శ్రీనివాసరావు, మాజీ వైస్ సర్పంచి రామాయలతో పాటు ప్రజలు వైసీపీకి గుడ్ బై చెప్పి టిడిపిలో చేరటం జరిగిందన్నారు. రానున్న ఎన్నిక ల్లో బొల్లా బ్రహ్మనా యుడు చిత్తుచిత్తుగా ప్రజలు ఓడించి తాము 40 వేల మెజార్టీతో విజ యం సాధించడం ఖాయమని అన్నారు. యారమా సు కోటేశ్వరరావు, గుంటూరు సాంబశివ రావు ,గడి పూడి విశ్వనాథం,గోరంట్ల హనుమం తరావు, గద్దే మస్తాన్రావు, బోడెపుడి వెంకటేశ్వర్లు, బొల్లా పేర య్య, సాదినేని కృష్ణమూర్తి,దొడ్డ ఏడుకొండలు, జుంజి యోహాను, బత్తుల వెంకటేశ్వర రావు,గన్నవ రపు శ్రీనివాసరావు,అమృతపూడి కోట య్య, మల్లవ రపు రవి పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నా రు.

# యువత ఓటు హక్కు సద్వినియోగం గురించి చేసుకోవాలి కలెక్టర్ శివ శంకర్




నరసరావుపేట, మేజర్‌న్యూస్

యువత ఓటు హక్కు వినియోగం గురించి అవగాహన పెంచుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ అన్నారు. గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు స్థానిక భువనచంద్ర టౌన్ హాల్లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగం, ఎన్నికల సంఘం ఇచ్చిన హక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలన్నరు. 1950-జనవరి 26 గణతంత్ర దినోత్సవానికి ఒక రోజు ముందు ( జనవరి-25,1950) న ఎన్నికల సంఘం ఏర్పడిందని, అప్పటి దేశములో ప్రశాంత్, పారదర్శకముగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల స్సంఘం విధులు నిర్వహిస్తున్నదని తెలిపారు. 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హోక్కు కలిగి ఉండాలని, రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరు తమ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. పల్నాడు జిల్లాలో 2.4 శాతం మంది యువత మాత్రమే ఓటుహక్కును కలిగివున్నారని, దానిని 4 శాతానికి పెంచవలసిన అవసరం ఉన్నదన్నారు. ఓటు హక్కు కుల,మతాలకు, ధనిక, పేద అందరికి ఒకటే అని , ఎన్నికల విషయంలో అందరూ సమనామే అని పేర్కొన్నారు.స్ సామాజిక, ఆర్థిక, రాజకీయాలకు అతీతతంగా స్వేచ్ఛాయుతంగా ఎన్నికలలో పాల్గోనాలన్నారు. జిల్లా ప్రత్యేక సారాంశ సవరణ ద్వారా చనిపోయిన ,డబుల్ ఎంట్రీలు, శాస్వతంగా బదలీ అయిన వారు సుమారు లక్షా ఏడు వేల ఓట్లు తొలగించడం జరిగిందని, అదేవిధముగా నూతనంతా లక్షా పదకొండు వేల ఓట్లు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నపుడు తప్పనిసరిగా సి-విజిల యాప్ ద్వారా సమాచారాన్ని భాద్యాతాయుతంగా అందచేయాలని సూచించారు. నామినేషన్ ప్రక్రియ మొదలు వరకు వోటు హక్కు పొందవచ్చని, సవరణలు ఉంటాయని పేర్కొనారు. ఓటు హోక్కు వినియోగం,ఆవశ్యకత పై పలువురు విధ్యర్థులు ధైర్యంగా వారి వారి అభిప్రాయాలను తెలపడం గొప్ప విషయం అని కొనియాడారు. జిల్లాలో పోలింగ్ శాతం 86% గా ఉందని దానిని 87 శాతానికి పెంచాలన్నారు. జాయింట్ కలెక్టర్ శ్రీ.శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మారు మూల ప్రాంతంలో ఉన్న వారికి సైతం ఓటు హక్కు కల్పించి వినియోగించుకునేలా చర్యలు చేపట్టిందన్నారు.ప్రతి ఓటు విలువైనదని, దానిని సరైన వార్కి వేసి సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 సంవత్సరములు నిండిన యువత తప్పనిసరిగాఓటు హక్కు కలిగి ఉండాలన్నారు.ఈ సందర్భంగా పలువురు సీనియర్ సిటిజన్స్ పోన్నపాటి ఈశ్వర రెడ్డి, యస్.కే.సైదా, సుబ్బారావు, నాగేస్వరమ్మ తదితరులను మరియు సీనియర్ పాత్రికేయులు అప్పారావు, రమేష్, రామనారేడ్డిలను సముచిత రీతిలో సత్కరించారు. అదేవిధముగా పాటశాల, కళాశాల స్థాయిలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన వారికి ప్రసంశా పత్రం, మొమెంటోలను అందచేశారు. కార్యక్రమంలో అమృత రాణి, షబ్నం ఆరా, అంజనీ మహాలక్ష్మి, ప్రశాంత్ , చైతన్య ల ప్రసంగం ఆహూతులను ఆలరించింది. తొలుత నరసరావుపేట గడియారపు స్థంబం నుండి భువన చంద్ర టౌన్ హాలు వరకు 14 వ జాతీయ ఓటర్స్ డే సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలక్టర్ కల్పశ్రీ, జిల్లా రేవిన్యూ అధికారి వినాయకం,రెవిన్యూ డివిజినల్ అధికారి శేషిరెడ్డి తదితరులు పాల్గొనారు.

# పోలింగ్ బూత్‌లను యధావిధిగా కొనసాగించాలి :డాక్టర్ చదలవాడ



నరసరావుపేట మేజర్‌న్యూస్

నియోజకవర్గంలోని పోలింగ్‌బూత్‌లను యధావిధిగా కొనసాగించాలని కోరుతూ డిఆర్వో వినాయకం కు తెలుగుదేశం పార్టీ నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు గురువారం వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నరసరావుపేట వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చెప్పడంతో పెట్లూరివారిపాలెం 223,224,యల్లమంద గ్రామంలో 232,రావిపాడు గ్రామంలో 72 రొంపిచర్లలో 36,37 బూతులు మార్చమని అధికారులను ఆదేశించారన్నారు.తర్వాత రెండు రోజులు సెలవు ఉండటం వలన మేము మార్పు అంశం పై ఫిర్యాదు చేయలేకపోయామని తర్వాత ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించడం లేదని వాపోయారు.పోలింగ్ బూతులు మార్చవద్దని ఆర్డీవో, ఎమ్మార్వో, సీఈఓ లను కోరిన మార్పు అంశం వాయిదా వేయకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. ప్రజల సౌకర్యార్థం పోలింగ్ బూతులు మార్చాలే కానీ ఎమ్మెల్యే అనుకూలార్థం పోలింగ్ బూతులు మార్చకూడదని డా॥చదలవాడ అరవింద బాబు అధికారు హెచ్చరించారు.పోలింగ్ బూతులు మార్చాలంటే ప్రతిపక్షాల సంప్రదించాలని,గ్రామ సభలు పెట్టి గ్రామ ప్రజలకు తెలియజేయాలని ఆలా కాకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం ఎవరి కోసమో చెప్పాలన్నారు.అధికారులు పద్ధతి మార్చుకొని పోలింగ్ బూతులను యధావిధిగా కొనసాగించకపోతే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తానని అధికారులను హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, బండారుపల్లి విశ్వేశ్వరరావు, పులుకూరి జగ్గయ్య, కడియం కోటి సుబ్బారావు, గూడూరు శేఖర్, షేక్ మాబు, కన్యదరారాజు, ముప్పాళ్ళ నాగేశ్వరరావు, మానుకొండ రామ కృష్ణ, కొక్కెర గంగాధర్, ఆలపాటి శ్రీనివాసరావు, దమ్మాటి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా షేక్ సిద్దయ్య



వినుకొండ మేజర్‌న్యూస్

బీసీల ఐక్యతను చాటి, బీసీ ల బలోపేటానికి కృషి చెయ్యాలని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు పిలుపునిచ్చారు. వినుకొండ నియోజకవర్గ బీసీ నాయకుల ముఖ్య సమావేశం స్థానిక కారంపూడి రోడ్డులోని డాక్టర్ చలపతిరావు హాస్పిటల్‌లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకర్రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను హాజరయ్యారు. కేశన శంకర్రావు మాట్లాడుతూ బీసీల రాజ్యాదికారం దక్కించుకోవాలని దంపుడు మాటలు చెప్పి పదవులు పొందిన అనంతరం వారి ఐక్యతను మరుస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన పేర్కొన్నారు. పదవి పొందే వరకు బీసీల అభ్యున్నతే లక్ష్మన్న నేతలు ఆ పదవి పొందిన అనంతరం ఆయా పార్టీలకు కొమ్ముకాస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవులు లేకపోతే మరలా బీసీలు గుర్తుకురావడం పరిపాటిగా వారికి మారిందన్నారు. సమావేశం అనంతరం నియోజకవర్గంలోని బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో బిసి సంక్షేమ సంఘం పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడుగా డాక్టర్ పాశం నాగ మల్లేశ్వరరావు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా మీసాల మురళి కృష్ణ యాదవ్ ను, వినుకొండ నియోజకవర్గం బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ప్రముఖ న్యాయవాది షేక్. సిద్దయ్య, వినుకొండ మండల అధ్యక్షులు గా ఆకుమళ్ల ఖాసింలను ఎన్నుకొని కేసన చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ బీసీల బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు నియోజకవర్గంతో పాటు జిల్లాలోని బీసీల సమస్యలను తెలుసుకుని రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు తెలియజేసేందుకు కృషి చేస్తామని అన్నారు. నూతన కమిటీని పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పోట్లూరి సైదారావు, డాక్టర్. చలపతిరావు, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## యరపతినేని ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా




పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్:

పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ గురజాల వాగ్దేవి కాలేజిలో మెగా జాబ్‌మేళా జరుగుతుందని, యాభై ప్రముఖ కంపెనీలు మెగా జాబ్‌మేళాలో పాల్గొంటు న్నాయని, ఇప్పటికే రెండు వేల మంది యువత లింకు ద్వారా రిజిస్టర్ చేసుకున్నారన్నారు. స్థాని కుడైన నేను స్థానిక యువత కోసం జాబ్ మేళాలు నిర్వహిస్తున్నానన్నారు. త్వరలోనే పిడుగురాళ్లలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. నియోజక వర్గ నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకావాలని పిలుపునిచ్చారు. సైకో పాలనలో యువతకు,డీఎస్సీ లేదు, జాబ్ కేలండర్ లేదు.ఒక్క ఉద్యోగం కూడా లేదు. యువతను గంజాయి మత్తుకు బానసలుగా మార్చారన్నారు. స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఈ నాలుగున్నర ఏళ్లలో నియోజకవర్గంలో జాబ్ మేళాలు పెట్టి ఉద్యోగాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. అధికార పార్టీ నేతలు చేయాల్సిన జాబ్ మేళ పనిని, నేను అధికారంలో లేకపోయినా నియోజకవర్గ యువత కోసం ముందుకు వచ్చామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వారిని అడ్డం పెట్టుకొని అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వమే వారిపై దాడులు చేస్తున్నారన్నారు.వైసీపీ ప్రభుత్వంలో రాజకీయంగా ఎదిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ నేతలను పట్టించు కోడం లేదన్నారు.కోడి కత్తి కేసులో సాక్షాలను రూపుమాపేందుకు కోడి కత్తి శ్రీను పై ప్రభుత్వం నుండి ప్రాణ హాని జరిగే ప్రమాదం ఉందని అన్నారు. అధికారం కోసం జగన్ ఎంతటి దుర్మా ర్గానికైనా వెనకాడరన్నారు. బాబాయ్ వివేకానంద హత్య కేసులో సాక్షి పేపర్లో చంద్రబాబుపై ఆరోపణలు చేశారని, సిబిఐ అధికారులు నిజాలు నెగ్గుతేల్చాలన్నారు. నవరత్నాలలో రోజుకు ఒక రత్నం రాలిపోతుందని వ్యాఖ్యానించారు. జగన్‌కు రాజకీయ స్మశానం తప్పదని జోష్యం చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా నియోజకవర్గంలో, రాష్ట్రంలో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థుల గెలుపు ఖాయమని జోస్యం చెప్పారు.

## ఓటు వజ్రాయుధంలాంటిది: సాయి మార్కొండారెడ్డి




మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:

ఓటు వజ్రాయుధంలాంటిదని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని మంచి నాయకులను ఎన్నుకోవాలని పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమర్కొండా రెడ్డి అన్నారు. గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని చక్రధర్ డిగ్రీ కళాశాలలో కళాశాల విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి మార్కొండారెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటును పొందాలని ఫామ్ 6ను పూర్తి చేసి ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు ఎంతో విలువైనదని ఆలోచించి మంచి వ్యక్తిని ఎన్నుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు డిబేట్ కార్యక్రమం నిర్వహించి బహుమతులను అందజేశారు. వికలాంగునికి వాకింగ్ స్టాండ్ అందజేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం మహేశ్వర్ రెడ్డి, అధ్యాపకులు నవీన్ రెడ్డి, వెంకటేష్, గురవయ్య, ప్రసన్న రోసిరెడ్డి, పవనేశ్వర్ రెడ్డి, దుర్గా, రమాదేవి సారిక విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు



కారంపూడి, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా కారంపూడి మండలం కారంపూడి సర్కిల్ ఆఫీస్ నందు ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై రామాంజనేయులు. సి.ఐ చిన్న మల్లయ్య మాట్లాడుతూ బండి పేపర్లు కరెక్ట్‌గా ఉంచుకోవాలని ఆటో నడిపే ప్రతి ఒక్క డ్రైవర్. కాకి చొక్కా ధరించి వాహనం నడపవలెనని ఇన్సూరెన్స్ బ్రేక్ పేపర్లను. కరెక్ట్‌గా ఉంచుకోవాలని పరిమితిని మించి ప్రజలను ఆటలో ప్రయాణించేలా చేయొద్దని ప్రమాదాలను నివారించాలని అతివేగం ప్రమాదకరమని మీ కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా ఆటో నడపాలని ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు. తెలియజేశారు. చట్ట వ్యతిరేకంగా ఆటో పేపర్లు లేకుండా వాహనాలు నడిపిన యెడల చట్టపరమైన శిక్షలు విధించడం జరిగిందని సీ.ఐ చిన్న మల్లయ్య తెలియజేశారు. ఈ అవగాహన సదస్సుకు పిడుగురాళ్ల పాయింట్. ఒప్పిచర్ల పాయింట్ కొదమగుండ్ల, గురజాల, మేళ వాగు దాచేపల్లి. పాయింట్ డ్రైవర్లు హాజరయ్యారు.

## బెస్ట్‌బిఎల్‌వో అవార్డు అందుకున్న నాసరరెడ్డి




రెంటచింతల మేజర్‌న్యూస్

ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించినందుకు మండల పరిధిలోని గోలి గ్రామ వీఆర్వో నాసరరెడ్డికి కేంద్ర ఎన్నికల సంఘం ఎలక్ట్రోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందజేసింది. జాతీయ ఓటరు దినోత్సవం వేడుకలు పురస్కరించుకుని గురువారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో కలెక్టర్ శివశంకర్ ఆయనకు అవార్డు బహుకరించారు. బి ఎల్ వోగా అవార్డును ఎన్నికల సంఘం ఎంపిక చేసిన నేపథ్యంలో రూ.10 వేల నగదు, మెమొంటో, సర్టిఫికెట్ ను వీఆర్వో నాసర్ రెడ్డికి ఈ సందర్భంగా బహుకరించారు. ప్రత్యేక ఓటర్ నమోదు ప్రక్రియలో పూర్తిస్థాయిలో కృషిచేసిన నాసరరెడ్డికి అవార్డు రావడం పట్ల సహచర రెవెన్యూ అధికారులు, సిబ్బంది, వివిధ రాజకీయ పక్ష నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు అందుకోవడం తనకెంతో సంతృప్తి కలిగించిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

## భాజపా శ్రేణుల ఎన్నికల అవగాహన సదస్సు



వినుకొండ, మేజర్‌న్యూస్:

భారతీయ జనతా పార్టీ వినుకొండ నియోజకవర్గం స్థాయి భూత్ కమిటీ అధ్యక్షులు, శక్తి కేంద్ర ప్రముఖులు, మండల కమిటీల సమావేశం హనుమాన్‌నగర్‌లోని ఎంపిజి కళ్యాణమండపంలో జరిగింది. కార్యక్రమంలో జోనల్ విస్తారక్ సెగ్గం శ్రీనివాసరావు జిల్లా విస్తారక్ కాకుమాను భోగేశ్వరరావు ఎన్నికల్లో పనిచేయవలసిన విధివిధానాలను, ఓటర్ లిస్టు పరిశీలించుట, బూత్ కమిటీ పూర్తి చేయుట గురించి వివరించారు. నియోజకవర్గ ఇన్చార్జి యార్లగడ్డ లెనిన్, వినుకొండ పట్టణ అధ్యక్షులు ఆడిటర్ రాఘవులు, శావల్యాపురం మండల అధ్యక్షులు పూరేటి పేరయ్య, నూజెండ్ల మండల అధ్యక్షులు పారెళ్ళ లక్ష్మీ నారాయణ, ఈపూరు మండల అధ్యక్షులు ఏడుకొండలు మేడం రమేష్, జిల్లా కార్యదర్శి గొడవర్తి సుజాత జిల్లా ఉపాధ్యక్షులు ఎండ్లూరి వీరయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు గుడిపాటి చంద్రశేఖర్ మరియు మండల కమిటీ సభ్యులు కోట వెంకట సుధాకర్ సుధా గణేష్ డిఎస్ వెంకట లక్ష్మీనారాయణ గర్రె రామచంద్రరావు, సురభి మహేష్ పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ

**పట్టించుకోని అధికారులు, కౌన్సిలర్ "సతీష్" ఆవేదన**

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్



సత్తెనపల్లి పురపాలక సంఘ పరిధిలోని 11 వ వార్డ్ వెంగలరెడ్డి నగర్ లో జగనన్న ఇళ్ల పట్టాలు ఇప్పటికీ పంపిణీ కాలేదని అధికార పార్టీ కౌన్సిలర్ గుజ్జర్ల పూడి సతీష్ ఆవేదన వెలిబుచ్చారు. గురువారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ...తమ వార్డులో నీటి సమస్య, డ్రైనేజీ సమస్య, డ్రైనేజీలో విద్యుత్ స్తంభాలు ఉండటం వల్ల మురుగునీరు ప్రవహించకపోవటం, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సమస్యలు తిష్టవేసి వార్డు ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆయనన్నారు. తమ వార్డులో నెలకొని ఉన్న అనేక సమస్యలపై పలుమార్లు చైర్మన్ కు, అధికారులకు ,సిబ్బందికి ఫిర్యాదు చేసిన స్పందన కరువైందని వాపోయారు. మున్సిపల్ కార్యాలయానికి రేషన్ దందా చేసేవారు, గుట్కా వ్యాపారులు, తప్పులను ప్రశ్నించే వారిపై దౌర్జన్యానికి దిగేవారు వస్తున్నారే తప్ప, ప్రజా సమస్యలను తీర్చే వారే లేరని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. పురపాలక సంఘంలో జరిగే సమావేశాలకు తప్ప చైర్మన్ చల్లంచర్ల లక్ష్మీ తులసి ఎక్కడా కనిపించరని అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ ఉన్నతాధికారులు స్పందించి, చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ సతీష్ డిమాండ్ చేశారు.

## వాహన తనిఖీలు నిర్వహించిన సీఐ శరత్ బాబు



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

మాచర్ల పట్టణ సిఐ శరత్ బాబు ఆధ్వర్యంలో గురువారం పట్టణ రింగ్ రోడ్ సెంటర్లో వాహన తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. తనిఖీల్లో భాగం గా వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలతో పాటు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలను, వాహనాలలోని లగేజీని పరిశీలిం చారు. ఈ సందర్భంగా సిఐ శరత్ బాబు మాట్లాడుతూ సాధారణ తనిఖీల లో భాగంగా మాచర్ల పట్టణం రింగ్ రోడ్డు సెంటర్లో గురువారం వాహనా లను తనిఖీలు నిర్వహించడం జరిగిందని, ఎన్నికల సమయం సమీపి స్తుండడం తో ఉన్నత అధికారుల సూచనలు మేరకు ఇకపై ప్రతిరోజు వాహ న తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. వాహన తనిఖీ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ లు కేలం అరుణరెడ్డి, సౌందర్ రాజన్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## ఓపెన్ స్కూల్లో రెండో దశ ప్రవేశానికి ఈ నెల 30లోగా ఫీజు చెల్లించాలి

నరసరావుపేట, మేజర్‌న్యూస్

2023–24 విద్యా సంవత్సరంనకు పదోతరగతి, ఇంటర్లో కొత్తగా ప్రవేశం పొందేందుకు, ఏఐ సెంటర్లలో ఈనెల 30వ తేదీ లోగా అడ్మిషన్ ఫీజు చెల్లిందాలని డీఈఓ కె. శ్యాముల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పిల్–1లో రిజిస్టర్ అయ్యి అడ్మిషన్ ఫీజు చెల్లించని వారు పాత రిజిస్ట్రేషన్ నెంటర్తో అడ్మిషన్ ఫీజు చెల్లించి కొనసాగవచ్చని పేర్కొన్నారు. అడ్మిషన్ ఫీజు చెల్లించిన అభ్యాసకులు స్పెల్–1 అభ్యాసకులతో పాటు ఫిబ్రవరి 4 నుంచి మార్చి 17వ తేదీ వరకు జరిగే పీసీసీ తరగతులకు హాజరు కావాలని తెలిపారు. వేసవి సెలవుల్లో మే 1 నుంచి జూన్ 9వ తేదీ వరకు పీసీసీ తరగతులకు హాజరైన వారిని మాత్రమే జూన్/ జులై నెలలో జరిగే పరీక్షకు అనుమతిస్తారని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు సంబంధిత ఏ ఐ కేంద్రాల్లోని కో–ఆర్డినేటర్లను సంప్రదించాలని తెలిపారు.

## అవయవ దానం చేయడం

నరసరావుపేట, మేజర్‌న్యూస్

అవయవ దానం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఉజ్వల భారత మహిళా శక్తి సేవా సంఘం నిర్వాహకురాలు ఎం విజయలక్ష్మి అన్నారు. గురువారం నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం లో అంబేద్కర్ హాల్లో శరీర అవయవ దానం అవగాహన సదస్సు జరిగింది. ఈ సమావేశంలో డిఎంహెచ్వో డాక్టర్ రవి మాట్లాడుతూ అవయవ శరీరం దానం గురించి రక్తదానం గురించి ఇంపార్టెన్స్ గా ప్రజలకు వివరించడం జరిగింది. ఆసక్తి కలిగిన వాళ్లు దాదాపు ఒక పది మంది వరకు శరీర అవయవాదానం చేస్తామని ముందుకు రావడం జరిగింది. ఈనాటి సమావేశానికి విశాఖపట్నం నుంచి అఖిల భారత శరీరం సంఘం వ్యవస్థాపకురాలుగా సావిత్రి ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ గా మానుభవాలను ఈనాటి సదస్సులు షేర్ చేసుకోవడం జరిగింది ఈనాటి సమావేశానికి ఉజ్వల భారత మహిళా శక్తి సేవా సంఘం సభ్యులు సభ్యులు వి నగరాజుకుమారి. ఎం చైతన్య దీప్తి. వేణుకాదేవి. పి సౌలు బుజ్జి. ఎం జయమ్మ పలువురు మహిళలు సామాజిక కార్యకర్తలు హాజరవడం జరిగింది. మహిళా సంఘం నాయకురాలు సిహెచ్ రత్న కృష్ణ కుమారి మరియు పిడతలు రమాదేవి కృష్ణారావు కోట నాయక్ వంటి సామాజిక కార్యకర్తలు ఇంకా వివిధ సంఘాల సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సచివాలయం,ఆర్ బి కే నూతన భవనాల ప్రారంభోత్సవం

ఈపూరు, మేజర్‌న్యూస్





ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారధ్యంలోని తమ ప్రభుత్వం పార్టీలకతీతంగా ప్రజలకు సకాలంలో సేవలు అందించేందుకే గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లను తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని కొచ్చర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనము, రైతు భరోసా కేంద్రం, ఆరో ప్లాంట్ ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, అర్హులైన వారందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల రూపంలో లబ్ధి చేకూరడం జరిగిందని చెప్పారు. తమ ప్రభుత్వం సంక్షేమంతో పాటు , అభివృద్ధి కూడా అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అర్హులైన వారందరికీ ఆర్థికంగా ఉండటానికి సంక్షేమ పథకాలను తీసుకురావడం జరిగిందని , ప్రజల వద్దకు పాలన అందించడం కోసం ప్రతి గ్రామంలోనూ గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలనను తీసుకొచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. గతంలో జరిగిన అభివృద్ధికి నేడు జరుగుతున్న అభివృద్ధికి పోల్చి చూసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో పార్టీలకతీతంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. అదేవిధంగా నూతనంగా మంజూరైన ఫంక్షన్లను వృద్ధులకు అందజేశారు. కార్యక్రమంలో కొచ్చర్ల గ్రామ సర్పంచ్ కోపేల దేవరాజ్, సర్పంచ్ ఉయ్యాల వెంకటమ్మ, వైసిపి నాయకులు మోపూరు నర్సారెడ్డి, ఉయ్యాల సాంబయ్య, జెడ్పిటిసి నెంబర్ తుర్లపాటి చౌదయ్య, వైఎస్ఆర్సిపి మండల పార్టీ కోఆర్డినేటర్ , శాఖమూరి బుచ్చయ్య, గోనుగుంట్ల వెంకట హనుమయ్య, ఈపూరు సొసైటీ అధ్యక్షులు బొల్లా రాధాకృష్ణ, యువ నాయకులు కొండమీద తులసి తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు వెన్ను దన్నుగా తెదేపా: అర్తిమల్ల రమేష్

పెదకూరపాడు, మేజర్‌న్యూస్



రాజకీయ చరిత్రలోనే బీసీలకు పెద్దపీట వేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీనేనని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ అన్నారు. శుక్రవారం పెద్దకూరపాడు సాయి శ్రీనివాస కళ్యాణ మండపంలో మాజీ ఎమ్మెల్యే, పెదకూరపాడు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ డాక్టర్ కొమ్మలపాటి శ్రీధర్ అధ్యక్షతన అమరావతి పెద్దకూరపాడు మండలాలకు సంబంధించి నిర్వహించ తలపెట్టిన జయహో బిసి సదస్సు నిర్వహణ ఏర్పాట్లను గురువారం పరిశీలించారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెనువెంటనే వెనుకబడిన వర్గాలకు ప్రత్యేకంగా ప్రాధాన్యమిచ్చి ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.అమరావతి, పెదకూరపాడు మండలాల్లోని బిసి నేతలు, రాష్ట్ర జిల్లా మండల కార్యవర్గాల్లోని వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకు జరిగే సదస్సులో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కొమ్ము చిన్న పేరయ్య మీద హత్యాయత్నం

కారంపూడి, మేజర్‌న్యూస్



పల్నాడు జిల్లా,కారంపూడి మండలం, పెదకొద మగుండ్ల శివారు రెడ్డిపాలెం గ్రామస్తులైన కొమ్ము ఏసోబు మరియు కొమ్ము చిన్న పేరయ్య మీద హత్యాయత్నం, కారంపూడి మండలం బ్రహ్మనాయుడు కాలని వద్ద కాపు కాచిన 10 మంది. ఏసోబు, చిన్న పేరయ్య మీద దాడి.పూర్తి వివరాలు తెలియాల్సివుంది.

## ఓటు హక్కు అమూల్యమైనది

సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్

మండల కేంద్రంలో మండల అధికారుల ఆధ్వర్యంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భవానీ శంకర్ పాల్గొన్ని ముందుగా అధికారులతో,ఓటర్లతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ భవానీ శంకర్ మాట్లాడుతూ ఓటు హక్కు ఎంతో అమూల్యమైనదనీ ఓటు హక్కు సక్రమ వినియోగం ద్వారా ప్రజాస్వామ్య విలువలను పెంచవచ్చన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. అనంతరం స్తానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నుండి ముప్పాళ్ల గ్రామం వరకు ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో పుట్టారెడ్డి,ఎంఇవో–2 సీతారామిరెడ్డి,ఏవో అరుణ, డిటి లక్ష్మీ ప్రసాద్,పాఠశాల హెచ్ఎమ్ నాగేంద్రమ్మ,ఎన్ సి సి ఆఫీసర్ కోంజేటిసాయిజగన్నాధరావు, ఏఎస్ఐ నవరాజ్ పాఠశాల విద్యార్థులు,బాపట్ల అగ్రికల్చర్ కాలేజీ విద్యార్థులు,స్తానిక ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెసు పార్టీ లో చేరికలు

వినుకొండ మేజర్‌న్యూస్:నియోజకవర్గంలోని శావల్యాపురం మండలం పిచికలపాలెం గ్రామం కు చెందిన అమృతపూడి యోగయ్య , అమృతపూడి పిచ్చయ్య , అమృతపూడి వెంకయ్య వారు వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తనయుడు యువ నాయకులు బొల్లా గిరిబాబు సమక్షంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ లోకి చేరారు. పార్టీ లో చేరిన వారికి వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ, వినుకొండ నియోజకవర్గం లో ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి అందిస్తున్న సంక్షేమ పథకాల కు, జరుగుతున్న అభివృద్ధి కి ఆకర్షితులై వైయస్సార్ కాంగ్రెసు పార్టీలోకి చేరామనిచెప్పటం సంతోషంగా ఉందని తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ ధర్నా




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసి యేషన్ సత్తెనపల్లి తాలూకా పరిధిలో ని పెన్షనర్స్ స్థానిక కార్యాలయము ముందు ధర్నా చేశారు. రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు వారు ఈ ధర్నా నిర్వహిం చారు. బొడ్డు రామారావు ఈ కార్యక్రమాని కి అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ... అడిషనల్ క్వాంటమ్ పూర్వం మాదిరిగా ఇవ్వా లన్నారు. పెండింగ్ లో ఉన్న డి.ఆర్. బకాయిలను వెంటనే విడు దల చేయాలని సెక్రటరి పురుషోత్తం డిమాండ్ చేశారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. 11వ పి.ఆర్.సి బకాయిలను వెంటనే చెల్లించాల న్నారు. ఎన్జీవో సంఘ అధ్యక్షులు పెండెం మణి రావు ఈ కార్యక్రమం లో పాల్గొని సంభావాన్ని తెలియజేసి, హెల్త్ కార్డు ద్వారా అన్ని వ్యాధులకు గుర్తింపు పొందిన వైద్యశాలల్లో వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో పోతులూర య్య, కె ఎ ప్రసాద్, రంగారెడ్డి, వెంకటాద్రి, మురహరి రావు, కృష్ణ, రామకో టయ్య, నాగవర్ధన్, ఎంవీజె నాయు డు, అంబేద్కర్, జయనుల్లా, రమా దేవి, హెలీనా, మల్లేశ్వర రా వు, నరసింహారావు, హృదయ మేరి, రవి, వెంకట్రావు, హనుమం తరావు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

## వినుకొండలో పెన్షనర్ల ధర్నా

వినుకొండ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆంధ్రప్రదేశ్ ,అమరావతి, గుంటూరు వారి ఆదేశానుసారం దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కోర్కెల సాధన కొరకు నియోజకవర్గంలోని పెన్షనర్లు ప్లకార్డు లతో స్థానిక పెన్షన్ భవనము నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర్లు , ఉప ఖజానాధికారి షేక్ అజీముల్లా లకు వినతి పత్రం అందజేశారు. సంఘ సహ అధ్యక్షులు భువనగిరి సుబ్రహ్మణ్యం, సంఘ కార్యదర్శి కే. కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు కొండయ్య లు మాట్లాడుతూ 11వ పిఆర్సి లో తగ్గించిన అదనపు క్వాంటం ను తిరిగి పునరుద్ధరించాలి బీ పెండింగ్ లో ఉన్న కరువు బకాయిలను వెంటనే విడుదల చేయాలి బీ 11వ పిఆర్సి బకాయిలను వెంటనే విడుదల చేయాలి బీ హెల్త్ కార్డుల ద్వారా అన్ని రకాల వ్యాధులకు అన్ని గుర్తింపు పొందిన హాస్పిటల్స్ లలో ఉచితంగా వైద్య సేవలు అందించాలి బీ మెడికల్ రీయింబర్సుమెంట్ పరిధి 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచాలి బీ మట్టి ఖర్చులు పాత పద్ధతిలోనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ కోశాధికారి, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, ఈసీ మెంబర్లు, మరియు పెన్షనర్లు పాల్గొన్నారు.



# APPSC TSPSC గ్రూప్-2 ప్రిలిమ్స్

# ఇండియన్ హిస్టరీ గ్రాండ్ టెస్ట్-1

**1. సింధు నాగరికతను దృష్టిలో ఉంచుకొని ఈ క్రింది నదులలో భిన్నమయినది**
1. సింధు 2. సబర్మతి
3. యమున 4. ఘక్కర్

**2. సింధు నాగరికత కాలం నాటి సమాజంలో లేనివారు?**
1. ఆల్పనాయిడ్‌లు 2. మెడిటేరియన్లు
3. మంగోలాయడ్‌లు 4. కాకసాయడ్‌లు

**3. దశరాజుగణ యుద్ధం గురించి రాయబడిన శాసనం ఏది?**
1. పెర్సిపోలీస్ శాసనం
2. భోగజ్‌కోయీ శాసనం 3. సైరస్ శాసనం
4. ఇంద్ర–శాంభర్ శాసనం

**4. సింధు సంస్కృతిలో 'గుర్రం' గురించి క్రింది వ్యాఖ్యా నాలలో ఎన్ని నిజం?**
ఎ. గుర్రం తెలుసు. కానీ ఉపయోగించలేదు.
బి. గుర్రపు అవశేషాలు సుక్తాంజెర్‌లో లభించాయి
సి. సింధు ప్రజలు యుద్ధాలు చేయనందున గుర్రం అవసరం వారికి లేకున్నది
డి. ఆర్యులు యుద్ధ గుర్రాలతో రావడం వలన సింధూ వాసులు వృత్తాసుర యుద్ధంలో ఓడడం జరిగింది.
1. రెండు వ్యాఖ్యానాలు నిజం
2. మూడు వ్యాఖ్యానాలునిజం
3. నాలుగు వ్యాఖ్యానాలునిజం
4. నాలుగు వ్యాఖ్యానాలు అసత్యం

5. ఋగ్వేదంలోని పది మండలాలలో ఇది లేదు.
1. కణ్వ 2. భరద్వాజ
3. గౌతమ 4. వామదేవ

**6. అర్యులకాలంలో శతాదాయం ఏ రూపేణా చెప్ప బడింది?**
ఎ. వంద గోవుల గురించి
బి. ఒక మనిషి ప్రాణం గురించి
సి. అప్పటి ప్రజల ఆదాయం గురించి
డి. వరుడికి వధువు ఇవ్వవలసిన కట్నం గురించి
1. ఎ నిజం 2. ఎ మరియు బి నిజం
3. ఎ,బి,సి నిజం 4. డి మాత్రమే నిజం

**7. శ్రేణులు, వడ్డీ వ్యాపారాల గురించి చెప్పిన బ్రాహ్మణం ఏది?**
1. ఐతరేయ బ్రాహ్మణం
2. శతపథ బ్రాహ్మణం
3. కౌషితకి బ్రాహ్మణం 4. ఇవేవీ కావు

**8. స్త్రీ హత్య, గోహత్య, బ్రాహ్మణ హత్య ఘోరమయిన నేరాలు అన్న గ్రంథం**
1. కమండపుని నీటిసారం
2. కౌటిల్యుడి అర్ధశాస్త్రం
3. విశాఖదత్త ముద్రారాక్షసం
4. మెగస్థనీస్ ఇండికా

**9. గుప్తుల సముద్రగుప్తుడికి సంబంధించి నిజం అయిన వ్యాఖ్యానాన్ని గుర్తించండి**
ఎ. ఇతనిని వి.ఎ. స్మిత్ ఇండియన్ నెపోలియన్ అని పేర్కొనడం జరిగింది.
బి. సముద్రగుప్తుడుది ప్రశస్తి శాసనం
సి. సముద్రగుప్తుడు శకులతో యుద్ధం చేయలేదు
డి. సముద్రగుప్తుడు శాలంకాయన హస్తివర్మను ఓడించలేదు.
1. 'ఎ' మాత్రమే నిజం 2. ఎ, బి, డి నిజం
3. ఎ,బి,సి నిజం 4. డి మాత్రమే నిజం

**10. హర్షుడికి చెందిన నాగానందం, రత్నావళి, ప్రియదర్శిక రచనలు ఏ మతానికి దగ్గరగా ఉంటాయి?**
1. జైనం 2. బౌద్ధం
3. శైవం 4. వైష్ణవం

**11. ఖురాన్ ప్రతులు రాసి, అమ్మగా వచ్చిన దబ్బుతో జీవితం గడిపిన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?**
1. నాశిరుద్దిన్ 2. బాల్బన్
3. గియాజుద్దిన్ 4. ఫిరోజ్ షా

**12. ఈ క్రిందివానిలో కుతుబ్‌మినార్‌కి ప్రవేశద్వారం ఏది?**
1. లాల్‌దర్వాజా 2. అల్లైదర్వాజా
3. సిరిదర్వాజా 4. బులంద్ దర్వాజా

**13. కడు ప్రతిభావంతురాలయిన రజియా సుల్తానా స్త్రీ కావడం వల్లనే విఫలం అయింది అన్నది?**
1. పెరిస్టా 2. తబతబ
3. అల్ బెరూనీ 4. మిన్‌హాజ్‌ఉస్ సిరాజ్

**14. ఢిల్లీ సుల్తానుల కాలంలో చహల్‌గని అనే పదం దేనికి దగ్గరగా ఉన్నది?**
1. అంతపుర రాణులు 2. గనులు, పరిశ్రమలు
3. సర్దారులు 4. గూఢాచారుల కూటమి

**15. హుమాయున్ పూర్తి పేరు గుర్తించండి.**
1. జలాలుద్దిన్ మహ్మద్ హుమాయున్

**APPSC** గ్రూప్-2 ప్రిలిమ్స్ ఫిబ్రవరి 25న నిర్వహిస్తున్నారు. తెలంగాణలో కూడా త్వరలో గ్రూప్ పరీక్షల షెడ్యూలు వచ్చే అవకాశం ఉంది. ఈ పరీక్షలకు సిద్ధమౌతున్న అభ్యర్థులు భారతదేశ చరిత్రలో తమ ప్రిపరేషన్ స్థాయి ని పరీక్షించుకునేందుకు కొన్ని ప్రామాణిక ప్రశ్నలతో కూడిన ప్రశ్నాపత్రాన్ని ఇస్తున్నాం.. ముందుగా ప్రశ్నలకు సమాధానాలను గుర్తించి తరువాత జవాబులు సరిచూసుకోండి..



2. నాశిరుద్దిన్ మహ్మద్ హుమాయున్
3. అస్కర్ మహ్మద్ హుమాయున్
4. జహరుద్దిన్ మహ్మద్ హుమాయున్

**16. సర్కార్ అనే పదాన్ని తొలిసారిగా పాలనలో ప్రవేశపెట్టినది?**
1. అక్బర్ 2. షేర్షా
3. అల్లాఉద్దిన్ ఖిల్జీ 4. ఫిరోజ్‌షా

**17. మొగలుల వాస్తుశిల్పకళను పీట్రడ్యూర్ అంటారు. ఇది ఎవరి కాలంలో వృద్ధి నొందింది?**
1. బాబర్ 2. ఔరంగజేబు
3. జహంగీరు 4. షాజహాన్

**18. ఈ క్రింది వానిలో పర్షియన్ రజ్‌నామా గా పిలువబడినది?**
1. వ్యాసమహాభారతం 2. వాల్మీకి రామాయణం
3. కాళిదాసు శృంగార శాకుంతలం
4. పోతనామాత్యుడి భాగవతం

**19. మొగలుల కాలంలో పోలజ్ అంటే ప్రతి సంవత్సరం పండే సారవంతమయిన భూమి. పరౌటి అంటే రెండు లేదా మూడు సంవత్సరాలకోసారి పండే భూమి. ఇక చచర్ అంటే మూడు లేక నాలుగు సంవత్సరాల కోసారి పండే భూమి. బంజర్ అంటే ఐదేళ్ళకోసారి పండే భూమి. అయితే ఈ విషయంలో ఒక పంటకు మరో పంటకు ఎందుకు సమయాభావం వచ్చినది?**
ఎ.భూములకు నిరంతరం నీటి సరఫరా లభించకపోవడం
బి. తరచుగా మొగలుల కాలంలో కరువు రావడం
సి. భూములకి క్రాప్ హాలిడే లాంటిది ఇస్తే, అవి తిరిగి సారాన్ని కూడుకుంటాయి.
1. ఎ మరియు బి 2. సి
3. డి 4. నాలుగూ నిజం

**20. "మొగల్ రాజ్యం ఎండిపోతున్న వృక్షం. కనుక దాని కొమ్మలు నరకవలసిన పని లేదు. తుదికంటా నరికితే అదే కూలుతుంది." ఈ మాటలు అన్నది**
1. శివాజి 2. శంభాజి
3. బాలాజీ విశ్వనాథ్ 4. మొదటి బాజీరావు

**21. పోర్చుగీసులు ఏ మొగల్ చక్రవర్తి భార్య చెలికత్తెలను క్రైస్తవంలోకి మార్చడానికి ప్రయత్నించారు?**
1. అక్బర్ 2. షాజహాన్
3. జహంగీర్ 4. బాబర్

**22. ఐడతకీచులు, వలందులను గుర్తించండి.**
ఎ. బ్రిటీషర్స్ మరియు డేన్‌లు
బి. పోర్చుగీసులు సి. డచ్చివారు
డి. ఫ్రెంచ్ వారు
1. డి నిజం 2. బి మరియు సి నిజం
3. ఎ నిజం 4. ఎ మరియు డి నిజం

**23. ముస్తఫానగర్ మరియు ముర్తజా నగర్?**
ఎ. ఏలూరు మరియు కాకినాడ
బి. కొండపల్లి, గుంటూరు
సి. విజినగరం, ఒంగోలు
డి. పెద్దాపురం, పిఠాపురం

**24. 1905 బెంగాల్ విభజన కాలంలో ఇది నిజం.**
1. కలకత్తాలో జాతీయ కళాశాల ఏర్పడింది.
2. బందరులో జాతీయ కళాశాల ఏర్పడింది
3. రాజమండ్రిలో జాతీయ హైస్కూలు ఏర్పడింది
4. పైవన్నీ నిజం

**25. గదర్ పత్రిక ఎక్కడ నుండి ముద్రించబడినది?**
1. న్యూయార్క్ 2. శాన్ ఫ్రాన్సిస్ కో
3. జార్జియా 4. మిన్నసోట

**26. బాలగంగాధర్ తిలక్ విషయంలో ఈ క్రింది వ్యాఖ్యానాలలో నిజం**
1. తిలక్ తొలిసారి గణపతి ఉత్సవాలను పూనేలో 1893లో నిర్వహించారు.
2. బాలగంగాధర్ తిలక్ తొలిసారిగా శివాజీ ఉత్సవాలను పూణెలో నిర్వహించింది 1895
3. బాలగంగాధర్ తిలక్ కలకత్తాలో శివాజీ ఉత్సవాలను నిర్వహించింది 1906
4 పైవన్నీ నిజం.

**27. అజాద్ హింద్ ఫౌజ్ స్థాపకులు ఎవరు?**
1. సుభాష్ చంద్రబోస్ 2. మోహన్ సింగ్
3. మదన్ లాల్ 4. జగబంధు

**28. రెండో గుండ్రపు బల్ల (1931) సమావేశానికి గాంధీజీతో పాటు హాజరయిన ఏకైక భారత సంస్థానాధీశుడు**
1. పానగల్ రాజా 2. పాటియాలా రాజా
3. బొబ్బిలిరాజా 4. రాయగడ్ రాజా

**29. స్వాతంత్ర్యం వచ్చే సమయాన ఉన్న భారతీయ సంస్థానాధీశుడు**
1. భోపాల్ రాజా 2. పాటియాలా రాజా
3. బికనీర్ రాజా 4. జోథ్‌పూర్ రాజా

**30. సర్దార్ వల్లభాయి పటేల్‌ని ఐరన్ మాన్ ఆఫ్ ఇండియా అని ఎందుకంటారు?**
1. ధృడచిత్తంతో సంస్థానాల విలీనీకరణ చేసినందుకు
2. మొదటి హోంశాఖ మంత్రి అయినందుకు
3. జాతీయోద్యమంలో బోర్డోలీ సత్యాగ్రహం చేసినందుకు
4. 1931లో సర్దార్ వల్లభాయి పటేల్ అధ్యక్షతన ప్రాథమిక హక్కుల తీర్మానం ఆమోదం జరిగినందుకు

**31. తన రాజ్యంలో హోలీ, దసరా పండుగలు నిర్వహించినది ఎవరు**
ఎ. మహ్మద్ బిన్ తుగ్లక్
బ్రి. ఫిరోజ్ షా తుగ్లక్
సి. ముబారక్ షా డి. బాల్బన్
1. ఎ మరియు బ్రి 2. ఎ మాత్రమే
3. ఎ మరియు బ్రి,సి 4. 4 ఆప్షన్లు నిజం కాదు.

**32. రాచరికపు గౌరవాన్ని అధికారాన్ని పునరుద్ధరించ టానికి బాల్బన్ ఈ క్రింది చర్యల్లో ఏ చర్యలు తీసుకు న్నాడు?క్రింది కోడ్‌ల ద్వారా సరైన జవాబు రాయండి?**
ఎ. పౌరాణిక కథానాయకుడు తిఫ్రిసియబ్ సంతతికి చెందిన వాడని చెప్పుకునెను.
బి. ఇరాన్ రాజు ఆస్తాన మర్యాదలను తన ఆస్థానంలో ప్రవేశపెట్టడం జరిగింది.
సి.హరీం (అంతఃపురం) పై కఠిన ఆంక్షలు విధించెను.
డి. తన రాజ్య సరిహద్దులను నిర్ణయించెను.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. సి మరియు డి 4. సి మరియు ఎ

**33. ఘియాజుద్దీన్ మహమ్మద్ బాల్బన్ రాజధర్మ స్వరూపం థియరీకి మూల కారణం ఏమిటి?**
ఎ. చహల్ గని అనే 40 మంది తురుష్క సర్దారుల కూటమిని అంతం చేయడం
బి. తన రాజరికాన్ని సుస్థిరం చేసుకోవడం కొరకు
సి. ప్రజల్లోనూ, ఉద్యోగుల్లోనూ సుల్తాన్ పట్ల భయ గౌరవాలు కల్పించడం
డి. గూఢచారి వ్యవస్థను పటిష్టం (బరీద్‌లు) చేయడం
1. ఎ మరియు బి 2. సి మరియు డి
3. ఎ,బి,సి,మరియు డి 4. డి మాత్రమే

**34. బాల్బన్ ప్రవేశపెట్టిన రాజధర్మ స్వరూపంలోని కాన్సెప్ట్‌లో నిజం?**
ఎ. మరణ దండన బి. అతిగా మాట్లాడక పోవడం
సి. నవ్వక పోవడం
డి. ఎల్లపుడూ రాచరికపు దుస్తులతోనే ఉండడం
1.ఈ నాలుగు ఆప్షన్స్‌లో ఒక ఆప్షన్ మాత్రమే నిజం
2. నాలుగు ఆప్షన్స్ నిజం
3. రెండు ఆప్షన్స్ మాత్రమే నిజం
4. మూడు ఆప్షన్స్ మాత్రమే నిజం.

**35. ఏ ఢిల్లీ సుల్తాన్ చనిపోతే "అతని బాధ ప్రజలకి, ప్రజల బాధ అతనికి తప్పి పోయింది" అని లేన్‌పూల్ చమత్కరించెను.**
1. మహ్మద్ బిన్ తుగ్లక్ 2. ఫిరోజ్ షా తుగ్లక్
3. జలాలుద్దీన్ ఫిరోజ్ ఖిల్జీ 4. అల్లాఉద్దీన్ ఖిల్జీ

**జవాబులు :**
1)3, 2)4, 3)2, 4)2, 5)3, 6)2, 7)2, 8)2, 9)3, 10)2, 11)1, 12)2, 13)4, 14)3, 15)2, 16)2, 17)3, 18)1, 19)2, 20)4, 21)2, 22)2, 23)2, 24)4, 25)2, 26)4, 27)2, 28)3, 29)1, 30)1 31)2 32)1 33)3 34)2 35)1



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## హత్య రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ ఎమ్మెల్యే :చదలవాడ



నరసరావుపేట మేజర్ న్యూస్

నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అవినీతి,అక్రమ కేసులు, హత్య రాజకీయాల పాల్పడ్డారని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్స రాలుగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అవినీతి, అక్రమాల, హత్యా రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలతో కలిసి పోరాటం చేస్తున్నానన్నారు.ఓడిపోయిన రెండో రోజు నుంచే ప్రజా సమస్యల పై అలుపెరుగని పోరాటం చేస్తున్నానని డా॥చదలవాడ అరవింద బాబు తన ప్రాణం ఉన్నంత వరకు నరసరావుపేట ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తుంటానన్నారు. గోపిరెడ్డి పై చేసే పోరాటంలో అన్ని వర్గాల ప్రజలు తనకు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వరకట్టకు చెందిన షేక్ పెద్ద బాజీ, ఇబ్రహీం, అలవాల గ్రామానికి చెందిన వెన్న బాలకోటి రెడ్డి లను హత్య చేయించిన కిరాయి గుండా ఎమ్మెల్యే గోపిరెడ్డియని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తల పై అక్రమ కేసులు పెట్టి గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పైశాచిక ఆనందం పడుతున్నారని టీడీపీ కార్యకర్తలపై పెట్టిన ప్రతి కేసుకు అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని హెచ్చరించారు. గంజాయి, గుట్కా,మట్కా, మద్యం, మట్టి, ఇసుక, మాఫియాతో వేల కోట్లు సంపాదించారన్నారు. పేదల రేషన్ బియ్యాన్ని పందికొక్కుల్లా వైసీపీ నాయకులు తినేశారని ఆరోపించారు.నరసరావుపేట నియోజకవర్గ పరిధిలో సుమారు 200ఎకరాల ప్రభుత్వ భూమిని గోపిరెడ్డి భూ బకాసు రుల్లా 100 కోట్లు అమ్ముకున్నారని ఆరోపించారు.ప్రజలు కడుపు కట్టుకొని సంపాదించుకున్న డబ్బులను వడ్డీలకు ఇచ్చుకుంటే ప్రజల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకున్న వ్యక్తులు ఐపీలు పెట్టి గోపిరెడ్డికి కప్పంకట్టి ప్రజలకు కుచ్చు టోపీలు పెట్టారన్నారు. కరోనా సమయంలోను తోపుడు బండ్లు, చిరు వ్యాపారుల దగ్గర జి.టాక్స్ పేరుతో వారి సంపాదనను జలగలా గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అనుచరులు పిల్చేసారన్నారు. నరసరావు పేటలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కాదని దోపిడి రెడ్డి శ్రీని వాసరెడ్డియని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య,మాజీ ఎంపీపీ కడియం కోటి సుబ్బారావు,ఇక్కుర గ్రామ మాజీసర్పంచ్ కొల్లి వెంకటేశ్వర్లు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కార్యదర్శి చింతిరాల బాలు,టీడీపీ రాష్ట్ర మైనారిటీ నాయకులు మీరవాలి,నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు మాబు,క్లస్టర్ ఇన్‌ఛార్జ దండ శివరామకృష్ణ, నరసరా వుపేట మం డల తెలుగు యువత అధ్యక్షుడు యంపరాల ఖాసీం, పెట్లూరివారి పాలెం గ్రామనాయకులు కొక్కెర గంగాధర్ పాల్గొన్నారు.

# గురజాల సెగ్మెంట్‌కు కాంగ్రెస్ అభ్యర్థిగా పరిశీలించాలని దరఖాస్తు

**35 ఏళ్లుగా కాంగ్రెస్‌కు సైనికుడిగా పని చేశాను – పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా సేవలందించాను**

**నా రికార్డును పరిశీలించి గురజాల అభ్యర్థిగా ఆమోదించాలని విజ్ఞప్తి**

**రాష్ట్ర పరిశీలకులు మాణిక్యరావు టాగూర్‌కి దరఖాస్తు అందజేసిన జానీ**

దాచేపల్లి, మేజర్‌న్యూస్ :

35 ఏళ్ల నా రాజకీయ ప్రస్థానంలో కాంగ్రెస్ కి విశిష్ట సేవలు అందించాలని వాటిని పరిగణలోకి తీసుకొని గురజాల నియోజకవర్గంకు కాంగ్రెస్ తరపున నా అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శ కరాలపాటి జానీ విజ్ఞప్తి చేశారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ 175నియోజకవర్గాలకు దరఖాస్తులు చేసుకోవా లని సూచించిన నేపథ్యంలో కరాలపాటి జానీ నియోజకవర్గానికి తన పేరు పరిశీలించాలని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ మాణిక్యరావు ఠాగూర్‌కి బుధవారం విజయవాడలో దరఖాస్తు అందజేశారు. కాగా,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్యం. ఠాగూర్ (ఎంపీ) చేతుల మీదుగా, మాజీ రాజ్యసభ సభ్యులు రామచంద్ర రావు, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్, నర్సాపేట పార్లమెంటు ఇంచార్జి షేక్ మస్తాన్వలి సమక్షంలో గురజాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శాసనసభ అభ్యర్థిగా పోటీ చేయుటకు దరఖాస్తు అందుకొని, రాహుల్ గాంధీ ప్రొఫెషనల్ రాష్ట్ర చైర్మన్ సోమశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చేవూరి శ్రీధర్ రెడ్డి సమక్షంలో గురజాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాల పాటి జానీ దరఖాస్తు అందజేయడం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా కరాలపాటి జానీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి దేశం కోసం, దేశ స్వాతంత్రం కోసం, ఎన్నో త్యాగాలు చేసిన కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ, 1984 సంవత్సరంలో దాచేపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా పనిచేశానన్నారు. గుంటూరు జిల్లా మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ గా 1995 నుండి 96 వరకు గుంటూరు జిల్లా ప్రచార కమిటీ ఉపాధ్యక్షుడిగా 98 వరకు గుంటూరు జిల్లా మైనార్టీ ఆర్గనైజ్ సెక్రెటరీగా 2003 వరకు గుంటూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ జాయింట్ సెక్రటరీగా 2007 వరకు గుంటూరు జిల్లా,వక్ఫ్ బోర్డు కమిటీ సభ్యునిగా, పిడుగురాళ్ల అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గా పనిచేశానన్నారు. 2013 వరకు గురజాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యునిగా 2019వరకు పనిచేశానన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శిగా, గురజాల నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యునిగా ప్రస్తుత బాధ్యతలు నిర్వహిస్తూ,



రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా పనిచేసిన ఎన్. రఘువీరా రెడ్డి గురజాల నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులుగా నియమించిన 2016 నుండి ఈరోజు వరకు కూడా సొంత నిధులతో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకొని దాని ద్వారా నియోజకవర్గంలో ఏఐసిసి పిలుపుమేరకు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు అనేక కార్యక్రమాలలో తూచా తప్పకుండా కార్యక్రమాల్ని నిర్వహించానన్నారు. ఆనాటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అవలంబించిన తొమ్మిది సంవత్సరాల పాలనలో అనేక నిరసన కార్యక్రమాలలో పాల్గొని, మరలా ఆ తర్వాత ఏర్పడ్డ చంద్రబాబు ప్రభుత్వం , వైసిపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించామన్నారు. పది ఏళ్ల లో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేకాలకు వ్యతిరేకంగా అనేక నిరసన కార్యక్రమాలు, రాస్తారోకోలు,ధర్నాల కు పిలుపునిస్తున్న ఏఐసిసి, రాష్ట్ర పిసిసి కార్యక్రమాల్లో పాల్గొనన్నారు.అధికార పక్షాలైన నరేంద్ర మోడీ, జగన్మోహన్ రెడ్డి ప్రజావ్యతిరే కాలను, అనేక ప్రెస్ మీట్ లు పెట్టి ఖండించడం జరుగుతుందన్నారు. ఎన్ ఆర్ సి బిల్లులు గాని, రైతు వ్యతిరేక చట్టాలు గాని, పెంచిన విద్యుత్ చార్జీలు గాని, మణిపూర్ లో జరిగిన హింసకు వ్యతిరేకంగా గాని, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఈడి దాడులకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు అయితే గాని, రాహుల్ గాంధీ ప్రశ్నించినందుకు, పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేసి, ఆయన ఇంటిని కాళీ చేయించిన విధానం మీద నిరసన కార్యక్రమాలు చేశానన్నారు. పార్లమెంటు మీద దాడి జరిగితే దాన్ని ప్రశ్నించిన ఇండియా కూటమి సభ్యులైన 146 మందిని సస్పెండ్ చేసినందుకు ధర్నా నిరసన కార్యక్రమాల్లో గాని, రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ చార్జిలు విపరీతంగా పెంచినందుకు విద్యుత్ సబ్టేషన్ ముందు ధర్నా కార్యక్రమాలు అయితే ఏమి, రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిసి రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టం జరిగితే , క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించి రైతుల కొరకు నష్టపరిహారం ఇప్పించే కార్యక్రమాన్ని డిమాండ్ చేయటం జరిగిందన్నారు. అదేవిధంగా,కర్నూలులో జరిగిన రైతు గర్జన కార్యక్రమంలో పాల్గొంటే ఏమి, తెలంగాణ రాష్ట్రంలో ఆర్ జి పి ఆర్ ఎస్ చేపట్టిన నిరసన కార్యక్రమం, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో చేపట్టిన పాదయాత్రలో ఆర్ జి పి ఆర్ ఎస్ నేషనల్ చైర్మన్ అయిన మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని 581 మంది సభ్యులు చేర్పించడం, 2016, 2019 మధ్యలో బూత్ కమిటీల సభ్యుల నియమించడం జరిగిందన్నారు . ఆనాటి నుండి ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీ ఒక కార్యకర్తగా నిబద్ధతతో, కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమాన్ని ఇచ్చినా తూచా తప్పకుండా కాంగ్రెస్ పార్టీలో పనిచేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ముగ్గురు పిసిసి అధ్యక్షులు ఎం రఘువీరా రెడ్డి, సాకే శైలజనాథ్, గిడుగు రుద్ర రాజు హయాంలో కాంగ్రెస్ కార్యక్రమాలు పాల్గొనన్నారు. ప్రస్తుతం రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలుగా, జననేత, మహా నాయకుడు, మరుపురాని, మర్చిపోలేని, రైతు పక్షపాతి, ఉచిత విద్యుత్తును, రైతు రుణమాఫీని అందించిన, ప్రజా రంజక పాలన అందించిన గొప్ప నేత రాజశేఖర్ రెడ్డి ముద్దుబిడ్డ శ్రీమతి షర్మిలమ్మ నాయకత్వంలో పనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. షర్మిలమ్మ రాకతో కాంగ్రెస్ పార్టీలో ఒక నూతన ఉత్తేజాన్ని, రాష్ట్ర ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు.షర్మిలమ్మ రాకతో అధికారపక్షం ఉక్కిరిబిక్కిరి అవుతుందని, మహానేత రాజశేఖర్ రెడ్డి ఆశయాలను నెరవేర్చే దిశగా, ఈ దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేయాలని రాజశేఖర్ రెడ్డి ఆశయాల దిశగా షర్మిలమ్మ పనిచేస్తున్నారన్నారు.రానున్న 2024లో అనేక మంది కాంగ్రెస్ పార్టీ సీనియర్లకు కాంగ్రెస్ పార్టీ శాసనసభ సభ్యులుగా పోటీ చేసే అవకాశాన్ని కరాలపాటి జాని ఆశాభావం వ్యక్తం చేశారు .

## ఆసరా కాదు.. అక్కచెల్లెమ్మలకు టోకరా..!!

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్:

నోరు తెరిస్తే అక్కచెల్లెమ్మలంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పే జగన్ రెడ్డి ఆచరణలో మహిళలను నిట్టనిలువునా మోసం చేస్తున్నాడు. జీతాలు పెంచమని వేడుకున్న అంగ న్వాడీలపై కక్షకట్టి ఉక్కుపాదం మోపిన జగన్ రెడ్డి ఆసరా కింద మహిళలను ఉద్ధరిస్తాననడం సిగ్గుమాలిన చర్య కాదా? అని తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శిం చారు. గురువారం "కన్నా" క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చంద్రబాబు పాలనలో దినదిన ప్రవర్ధమానంగా వెలిగిన డ్వాక్రా వ్యవస్థను కూకటివేళ్లతో పెకలిస్తున్న జగన్ రెడ్డి ఆసరా పేరుతో తానేదో పొదుపు సంఘాలను ఉద్ధరిం చేస్తున్నట్టు మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించడం కాక మరేమిటి? రాష్ట్రంలో కోటీ 14 లక్షల మంది డ్వాక్రా మహిళలుంటే 79లక్షల మందికే ఆసరా అంటూ, సకాలంలో డ్వాక్రా రుణాలు చెల్లించిన 75% మందికి టోకరా వేయడం.. మోసం చేయడం కాదా జగన్ రెడ్డీ... చంద్రన్న హయాంలో పొదుపు మహిళలకు సున్నా వడ్డీ రూ.5 లక్షల వరకు వర్తింపజేశారు.

**మహిళలను ఆదుకున్నది తెలుగుదేశమే:**

తెలుగు రాష్ట్రాల్లో మహిళలు సాగిస్తున్న ప్రగతి పథానికి తెలుగుదేశం ప్రభుత్వం వేసిన పునాదులే కారణం. మహిళలకు ఆస్తిహక్కు, రాజకీయంగా 9% రిజర్వేషన్లు, స్త్రీ అభ్యున్నతికి పద్మావతీ మహిళా వర్సిటీ ఏర్పాటు, స్థానిక సంస్థలు, కళాశాలలు, ఉద్యోగాల్లో 33% రిజ ర్వేషన్లు అమలు చేసింది తెలుగుదేశమే. డ్వాక్రా వ్యవస్థ ఏర్పాటుతో మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడమే కాకుండా.. ఎప్పుడూ ఎవరూ ఊహించని విధంగా అంతర్జాతీయ వేదికలపై మహిళల్ని నిలబెట్టిన ఘనత చంద్రబాబుదేన్నారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిదులు ఆళ్ళ సాంబయ్య, పూజల వెంకట కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా పట్టివేత

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్:



మాచర్ల పట్టణం లోని వడ్డెరపాలెంకు చెందిన మంజుల నాగేంద్రమ్మ, చింతల తండాకు చెందిన మూడవత్ కేలి 20 లీటర్ల నాటుసారా క్యానుతో పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వద్ద ఉన్నారన్న విషయం తెలుసుకున్న సెబ్ సీఐ కిషోర్ తన సిబ్బందితో కలసి వెళ్లి వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 20 లీటర్ల నాటు సారా క్యాన్‌ను స్వాధీన పరుచుకున్నారు. ఈ సందర్భంగా సిఐ కిషోర్ మాట్లాడుతూ ఎవరైనా నాటుసారా తయారీ, అమ్మకం గంజాయి, గుట్కా అమ్మకం, తెలంగాణ మద్యం అక్రమ రవాణా లాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఉచిత ఇంటిస్థలాల రిజిస్ట్రేషన్ల కోసం నోటిఫికేషన్ జారీ

పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్

మండల న్యాయ సేవాధికార సంస్థ పిడుగురాళ్ల నవ రత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా ఉచిత ఇంటిస్థలాల రిజిస్ట్రేషన్ల కోసం గ్రామవార్డు సచివా లయా లను జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా గుర్తిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది.రిజిస్ట్రేషన్ల చట్టం లోని సెక్షన్ 7ప్రకారం ఉచిత ఇంటిస్థలాల రిజిస్ట్రేషన్ కోసం గ్రామవార్డు సచివాలయాలు ఇక నుంచి జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా మారతాయని తెలిపింది. జగనన్న శాశ్వత స్థలాల హక్కు పథకం కింద సెంటు భూమి ఇళ్లపట్టాలను రిజిస్ట్రేషన్ చేసేందుకు గానూ గ్రామ వార్డు సచివాలయాలను జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యా లయాలుగా ప్రభుత్వం మార్పు చేసిందని, వాటి పరిధి లోని లబ్దిదారులు సమీపంలోని గ్రామవార్డు సచివాల యాల్లోనే పట్టాలు రిజిస్ట్రేషన్ చేయించుకునేలా నోటిఫికేషన్ ఇచ్చింది.